ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 05-01- 2024 సంపుటి: 14 , సంచిక: 274, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



420లు ఎవరో తెలిసే ప్రజలు

## ఓడించారు

గడీల పాలన వద్దనే కాంగ్రెస్‌ను గెలిపించారు..
ఓటమి పాలైనా వారి అహంకారం తగ్గలేదు
ప్రభుత్వం ఏర్పడి 35 రోజులు కాకుండానే అక్కసు..
బీఆర్ఎస్‌పై శ్రీధర్‌బాబు, సీతక్క ధ్వజం

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): 420 ఎవరో.. డబుల్ 420 ఎవరో ప్రజలకు తెలుసని, అందుకే ఎన్నికల్లో ఓడించారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు విమర్శించారు. ప్రజలు ఓటమి రుచి చూపించినా బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికీ అదే అహంకార రీతిలో మాట్లాడుతున్నారని చెప్పారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కసీటు కూడా గెలిచే అవకాశం లేదని, దీంతో పార్టీ కనుమరుగైయ్యే ప్రమాదం ఉందనే,

తరువాయి 2వ పేజీలో...

సవరించిన మెట్రో ప్రతిపాదనలు

# ఆమోదించండి

పాలమూరుకు పెండింగ్ అనుమతులను క్లియర్ చేయండి

అదనపు ఐపీఎస్ పోస్టులివ్వాలని అమిత్ షాను కోరిన రేవంత్





సవరించిన ప్రతిపాదనల ప్రకారం మెట్రో రెండో దశ చేపడదాం
మూసీ రివర్ ఫ్రంట్‌కు సహకరించాలని హర్దీప్ సింగ్‌కు వినతి
ప్రాధాన్యతల దృష్ట్యా జాతీయ హోదా దక్కేలా చూడండి
కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌కు రేవంత్, ఉత్తమ్ వినతి
హోదా ఇవ్వలేం.. ఇతర స్కీంల కింద 60% నిధులిస్తాం:షెకావత్
టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై యూపీఎస్సీ ఛైర్మన్‌తో నేడు రేవంత్ భేటీ

న్యూఢిల్లీ, హైదరాబాద్, జనవరి 4 : "తెలంగాణలోని కరువు, ఫ్లోరైడ్ పీడిత జిల్లాలకు సాగు, తాగు నీరు అందిచేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అత్యంత కీలకమైనది. దీని ద్వారా హైదరాబాద్ నగరానికీ తాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటికే పలు అనుమతులు లభించాయి. సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లోని హైడ్రాలజీ, ఇరిగేషన్ ప్లానింగ్, కాస్ట్ ఎస్టిమేట్ అండ్ బీసీ రేషియో, అంతరాష్ట్ర డైరెక్టరేట్ అనుమతులు కేంద్ర జల సంఘం పరిశీలనలో ఉన్నాయి. వాటికి వెంటనే ఆమోదం వచ్చేలా చూడండి" అని సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరారు. 2021 జూలై 15న కేంద్రం జారీ చేసిన గెజిట్ ప్రకారం 2022 సెప్టెంబరు 13న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)కు

తరువాయి 2వ పేజీలో...

నెల గడవక ముందే

# అసహనమా?

- ఓటమిని తట్టుకోలేని బీఆర్ఎస్: కూనంనేని
- 17ఏని అడ్డుపెట్టుకుని బీజేపీ బ్లాక్‌మెయిల్
- జగన్-కేసీఆర్ భేటీ రాజకీయమే: నారాయణ

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోందని, ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వకుండానే అసహనం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సీపీఐ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మగ్దుంభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులు కాకముందే బీఆర్ఎస్ హడావుడి చేయడం మంచిపద్ధతి కాదని హితవు పలికారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం, వరంగల్, పెద్దపల్లి, నల్గొండ ,భువనగిరి స్థానాలపై దృష్టిపెట్టామని చెప్పారు.రాష్ట్రంలో రెండు రోజులపాటు జరిగిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ , సమితి సమావేశాల్లో శాసన సభ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకున్నట్లు చెప్పారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ 17ఏ తీర్పు విషయంలో సుప్రీంకోర్టు కాలాయాపన చేసిందని, దాన్ని అడ్డుపెట్టుకుని మోదీ ప్రభుత్వం తెదేపా అధినేత చంద్రబాబును, ఏపీ సీఎం జగన్‌ను బ్లాక్‌మెయిల్ చేస్తోందని విమర్శించారు. ఏపీ సీఎం జగన్ హైదరాబాద్ వచ్చి, మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించడం రాజకీయాల్లో భాగమే అన్నారు.



కేసీఆర్ పాలనలో 'రెవెన్యూ'

# చిన్నాభిన్నం

## క్రమబద్ధీకరణ పేరుతో వీఆర్ఏలకు టోపీ

సమస్యల పరిష్కారానికి రేవంత్ చర్యలు - వీఆర్ఏ జేఏసీ సమావేశంలో కోదండరాం

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. భూరికార్డుల అప్‌డేషన్ అని మొదలుపెట్టి, అది పూర్తి కాకముందే, వాటిలో తప్పులు సరిచేయకముందే డిజిటలైజ్ చేశారన్నారు. దీంతో రికార్డులు గందరగోళంగా మారిపోయాయన్నారు. గురువారం సోమాజీగూడలో వీఆర్ఏ జేఏసీ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వీసు క్రమబద్ధీకరణ పేరుతో వీఆర్ఏలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. భూరికార్డులను సరిచేయడానికి గ్రామస్థాయిలోనే పటిష్ఠమైన యంత్రాంగం ఉండాలని, దాన్ని కాపాడుకోవాల్సిన సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందన్నారు. వీఆర్వోలను, వీఆర్ఏలను ఇష్టానుసారంగా ఇతర శాఖల్లోకి పంపించిందని, వీఆర్వోలు సర్వీసు కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరికి జీతాలు కూడా సరిగా రావడం లేదన్నారు. 15,600 మంది వీఆర్ఏలను స్థానికత సూత్రాన్ని పాటించకుండా దూర ప్రాంతాలకు బదిలీ చేసిందన్నారు. వీరి సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించిందని, వీఆర్ఏలకు ఐడీ నంబర్లు కేటాయించి, జీతాలివ్వాలని ఆదేశించిందన్నారు. 'ధరణి' సమస్యలను పరిష్కరించే పనిని కూడా ప్రారంభించిందన్నారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని, వీఆర్ఏలకు స్థానికతకు తగ్గట్టు పోస్టింగులు ఇవ్వాలని కోరారు. రాండమైజేషన్‌లో భాగంగా 61 మంది రికార్డు అసిస్టెంట్లను ఏ శాఖకు కేటాయించలేదని, వారి సమస్యను పరిష్కరించాలన్నారు. 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏల వారసులకు అర్హతల ఆధారంగా ఉద్యోగాలివ్వాలని కోరారు. 2014 తర్వాత చనిపోయిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు లేక 20 వేల వీఆర్ఏల కుటుంబాలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ఒకటో తేదీన ముఖ్యమంత్రిని కలిసి వివరించగా మూడో తేదీనే సమస్యను పరిష్కరించారన్నారు. ఉద్యోగులందరికీ ఐదో తేదీలోపు జీతాలు ఇవ్వాలని ఆదేశించారన్నారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జేఏసీ కృతజ్ఞతలు తెలిపింది.

## నేనెవరికీ బినామీ కాదు

- కేసీఆర్ ను కలువలేదు
- కాళేశ్వరంపై విచారణ చేస్తే కమీషన్లెవరు తీసుకొన్నరో బయటపడ్తది
-ప్రధానిని గజదొంగ అంటరా
- బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాలు విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తాను మాట్లాడితే ఆదాయం తగ్గినట్టు ఉంది అని సీఎం కామెంట్ చేయడాన్ని కిషన్ రెడ్డి తప్పుపట్టారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే విచారణ చేయించాలని, కమీషన్లు ఎవరు తీసుకున్నారో తెలుస్తుందంటూ కామెంట్ చేశారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తన స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ప్రధాని మోదీని గజదొంగ అంటూ కామెం ట్ చేయడంపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ జాతీయ నేతలే గజదొంగలన్నారు. ఆ గజదొంగలకుయముడు మోదీఅని అన్నారు. ఆయన అవినీతి పరులెవ్వరినీ వదల రన్నారు. రేవంత్ రెడ్డి ఎలా సంపాదిం చారు..? ఆయనపై ఎన్ని కేసులేంటి అనేది తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని కిషన్ రెడ్డి అన్నారు.

**ఎన్నికల్లో లబ్ధి కోసమే అభయహస్తం**

పార్లమెంటు ఎన్నికల్లో గెలుపుకోసమే అభయహస్తం దరఖాస్తుల పేరిట కాంగ్రెస్ సర్కారు కొత్త డ్రామాకు తెరలేపిందని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పారు. దరఖాస్తులు స్వీకరిస్తూ ప్రజలను ప్రభుత్వం అయోమయానికి గురిచేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నా కావాలని ఎఫ్ఐఆర్ నంబర్ దరఖాస్తులో అడుగుతున్నారన్నారు.

బీఆర్ఎస్ నేతలు..

# దోపిడీ దొంగలు

రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ఖజానాను దోపిడీ దొంగల్లా దోచుకున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 390 డెకాయిట్(దోపిడీదారుల) సెక్షన్‌కు బీఆర్ఎస్ నాయకులందరూ అర్హులేనని విమర్శించారు. న్యాయవాదిగా చట్టాల గురించి తెలిసి తాను మాట్లాడుతున్నానని, కానీ బీఆర్ఎస్ నాయకులకు చట్టాలు, రాజ్యాంగం గురించి తెలియదని విమర్శించారు. పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలుచేయని బీఆర్ఎస్ నాయకులు.. ఏర్పాటై నెల రోజులు కూడా పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. నెల రోజుల్లోనే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 10లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేశామని చెప్పారు. మిగతా వాటి కోసం ప్రతీ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పొన్నం తెలిపారు. కాగా, రాష్ట్రంలోని లాండ్రీ, దోబీఘాట్, హెయిర్ సెలూన్‌లకు అందించే ఉచిత విద్యుత్ పథకాన్ని నిలిపివేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యుత్ శాఖను కోరారు. ఈ పథకం కింద డిస్కంలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# అద్దె బస్సుల సమ్మె లేదు..

## వారంలో సమస్యలు పరిష్కరిస్తం


ఇందుకోసం ఓ కమిటీ వేశాం - ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడి



హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి): నేటి నుంచి ప్రారంభం కావాల్సిన అద్దెబస్సుల యజమాన్యాల సమ్మెకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బ్రేకులు వేశారు. గురువారం అద్దె బస్సుల యాజమాన్యం సంఘంతో బస్ భవన్ లో సజ్జనార్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. సజ్జనార్ మాట్లాడుతూ.. అద్దెబస్సుల యజమానుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. దీని కోసం ఒక కమిటీని వేస్తామని తెలిపారు. జనవరి 5 నుంచి యధావిధిగా అద్దెబస్సులు నడుస్తాయని, ఎలాంటి సమ్మె ఉండదని అన్నారు. సంక్రాంతికి కూడా ఫ్రీ బస్ సర్వీస్ ఉంటుందని సజ్జనార్ వెల్లడించారు. పండుగ కోసం స్పెషల్ బస్సులను తిప్పుతామని వెల్లడించారు. తెలంగాణలో ప్రస్తుతం 2700 అద్దెబస్సులు రన్ చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి స్కీంతో ప్రయాణికుల రద్దీ పెరిగిందని దీంతో బస్సులు పాడవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తమ సమస్యలను పరిష్కరించకపోతే జనవరి 5 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సజ్జనార్ చర్చలతో సమ్మెకు బ్రేకులు పడటం విశేషం.

## సవరించిన మెట్రో ప్రతిపాదనలు

# ఆమోదించండి



మొదటి పేజీ తరువాయి...

డీపీఆర్‌ను సమర్పించామని నివేదించారు. ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.55086 కోట్లు అని పేర్కొన్నారు. దేశంలో ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్నా సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) అనుమతి తప్పనిసరని వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఎత్తిపోతలకు మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలతో పాటు కృష్ణా డెల్టాకు పోలవరం ద్వారా తరలించే 80 టీఎంసీల్లో సాగర్ ఎగువ రాష్ట్రాలు వాడుకోవడానికి ఇచ్చిన వెసులుబాటుతో 45 టీఎంసీల (మొత్తం 90 టీఎంసీలు) నికర జలాలు దక్కాయని గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు, 1,226 గ్రామాలతో పాటు హైదరాబాద్‌కు తాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని.. ఈ ప్రాధాన్యతల దృష్ట్యా కేంద్ర జల సంఘంలోని ఆయా డైరెక్టరేట్లతో పాటు టీఏసీ అనుమతి వచ్చేలా చూసి జాతీయ హోదా కల్పించాలని విన్నవించారు. కాగా, పాలమూరు ఎత్తిపోతలకు అదనపు నిధుల కేటాయింపుపై షెకావత్ సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సీఎం రేవంత్ సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014 నుంచి ఏ ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్ర మంత్రి గుర్తు చేశారని చెప్పారు. అయితే, ఇతర పథకాల కింద 60 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కాళేశ్వరం గురించిన ప్రస్తావన రాలేదని ఉత్తమ్ మీడియాకు చెప్పారు.

**సీఎం అయ్యాక తొలిసారి షా వద్దకు రేవంత్...** తెలంగాణకుఅదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ కోరారు. రాష్ట్ర విభజన సమయంలో 76 మంది ఐపీఎస్‌లను మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లాల విభజన రీత్యా, వివిధ శాఖల పర్యవేక్షణకు 29 మంది అదనపు ఐపీఎస్‌లను ఇవ్వాలని షాను కోరారు. కాగా, కొత్త బ్యాచ్ నుంచి ఈ మేరకు కేటాయిస్తామని షా హామీ ఇచ్చారు. నార్త్ బ్లాక్‌లోని షా కార్యాలయానికి వెళ్లిన రేవంత్.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆయనతో సమావేశమయ్యారు. పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజనను పూర్తి చేయాలని, పదో షెడ్యూల్ పరిధిలోని సంస్థల వివాదాన్ని పరిష్కరించాలని, ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్ విభజనను సాఫీగా పూర్తి చేయాలని, చట్టంలో పేర్కొనకుండా ఉన్న సంస్థలను ఏపీ క్లెయిమ్ చేసుకుంటుండడంపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. యాంటీ నార్కొటిక్స్ బ్యూరో బలోపేతానికి రూ.88 కోట్లు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి రూ.90 కోట్లు అదనంగా కేటాయించాలని కోరారు. రాజ్‌భవన్, హైకోర్టు, లోకాయుక్త, ఎస్‌హెచ్‌ఆర్సీ భవనాలను వినియోగించుకున్నందున రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించాలని రేవంత్ కోరారు. కాగా, సీఎం తొలుత ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రులను కలిశారు.

**సవరించిన మెట్రో ప్రతిపాదనలు ఆమోదించండి**

తాము సవరించిన హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రి హర్దీపసింగ్ పురీని సీఎం రేవంత్ కోరారు. సంయుక్తంగా చేపట్టే విషయాన్ని పరిగణించాలని విన్నవించారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని.. కేంద్రం సహకారం అవసరమని వివరించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వాటిని ఇచ్చేందుకు అనుమతివ్వాలన్నారు. గృహ నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, కేసీఆర్ పాలనలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైందని, పేపర్ లీకులతో భ్రష్టుపట్టిందని ఉత్తమ్ మండిపడ్డారు. పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం యూపీఎస్సీ చైర్మన్‌తో సీఎంతో కలిసి సమావేశం కానున్నట్లు చెప్పారు. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ సి.మురళీధర్ ఢిల్లీ వచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ హామీలు విడుదల చేయడం

# అవగాహన రాహిత్యానికి నిదర్శనం

- మతి భ్రమించి చిత్తశుద్ధి లేని చమత్కార వాఖ్యలు
- ఇటువంటి మాటలు అతని అవగాహన అహంకారానికి నిదర్శనం
- టిపిసిసి అధికార ప్రతినిది బండి సుధాకర్ గౌడ్



జనవరి 04 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) కాంగ్రెస్ 420 హామీలు అంటూ కేటీ రామారావు బుక్ లెట్ ను విడుదల చేయడం ఆయన యొక్క అవగాహన రాహిత్యానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే కొలమానమని ఆయనకు తెలియకపోవడం ఆయనకు ప్రజాస్వామ్యం పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల చేతిలో చీత్కారానికి గురై మతిభ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అహంకారపూరితంగా మాట్లాడుతున్న కేటీఆర్ ఖబర్దార్. మేము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసి తీరుతాం అని చెబుతున్నాను. అంతేగాక నీవు మంత్రిగా ఉన్న మున్సిపల్ శాఖలో నీవు వెలగబెట్టిన 420 వ్యవహారాలను త్వరలోనే బయటకు తీస్తామని చెప్తున్నాం. మీరు చెప్పే తప్పుడు ఆరోపణలను నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోతుంది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో పరిణితి చెందిన నాయకునిగా పాలన సాగిస్తూ గత ముఖ్యమంత్రులనుమరిపిస్తున్నారు. బండి సుధాకర్ గౌడ్ టి పి సి సి అధికార ప్రతినిధి తెలిపారు.

# ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ

- వార్డ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వ్యక్తి సిలివేరు శ్రీధర్
- 11 వ వార్డులో కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



జనవరి 04 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ పరిధి లోని 11వ వార్డు అభయాసం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు ప్రజలందరూ ఆగం కాకండి ఇది నిరంతర ప్రక్రియ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.అవసరం అయితే ఇంకా కొన్ని రోజులు పెంచుకుందామని అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ ఎలేందర్,కౌన్సిలర్ సమ్మెట సుధీర్, టౌన్ అధ్యక్షులు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మహమ్మద్ చోటు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఎండి అప్సర్, మున్సిపల్ కమిషనర్ జోన, ఏ.వొ, ఎమ్మార్వో, ఎంఈఓ, ఆర్పీలు సీఎం నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు

- టియుడబ్ల్యూజే (ఐజేయు) నేతల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం- టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు.

ఖమ్మం జనవరి 04(ప్రజా కలం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాదులోకలిసిన కలిసిన సందర్భంలో ఈ విషయాన్ని మంత్రి వెల్లడించారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జాతీయ కార్యదర్శి వై. నరేందర్రెడ్డి, టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు విరాక్అలీ, కె.రాంనారాయణ తదితరులు సమాచార శాఖ మంత్రి పొంగులేటిని కలిసిన సందర్భం లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రెండు రోజుల క్రితం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టి యు డబ్ల్యూ జె ఐజేయు జిల్లా నేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పొంగులేటి పక్షం రోజులో ఏ.డీ కార్యాలయం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన మూడు రోజులకే కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏ.డి కార్యాలయం ఉండేది .తెలంగాణ విభజన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో ఖమ్మం ఏ.డి కార్యాలయం సూర్యాపేట జిల్లాకు తరలి వెళ్ళిన విషయం తెలిసిందే.ఏ.డి ఆఫీస్ మంజూరుతో జిల్లా కు అదనంగా రెండు ఏపీఆర్ఓ పోస్టులు, మూడు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టైపిస్టు, ఒక రికార్డు అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి ఖమ్మంకు ఏ.డి కార్యాలయం మంజూరి పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలియ జేసింది. కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణమురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకు సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. సమాచార శాఖ పురోభివృద్ధికి మరింత సహకారం అందించాలని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) కోరింది.

# 420లు ఎవరో తెలిసే ప్రజలు ఓడించారు



మొదటి పేజీ తరువాయి...

తమపై నీచమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీభవన్‌లో మంత్రి సీతక్కతో కలిసి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్పు కావాలని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీల అమలు మొదలు పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేస్తే.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం ఖర్చును రూ.10 లక్షలకు పెంచి ప్రతి పేద కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చామని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ఇప్పటి వరకు 6 కోట్ల మంది వినియోగించుకున్నారని చెప్పారు. 3500 రోజులు పాలించిన వాళ్లు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 35 రోజులు కూడా కాకుండానే అక్కసు వెళ్లగక్కి తమ ఓర్వలేని తనాన్ని బయటపెట్టుకున్నారని శ్రీధర్‌బాబు విమర్శించారు. ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలను ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేస్తూ వస్తున్నామన్నారు. ప్రజాపాలన ఎలా ఉంటుందో ప్రజలంతా కళ్లారా చూస్తూనే ఉన్నారని చెప్పారు. ప్రజా దర్బార్ పెడితే వేలాది మంది వచ్చి విజ్ఞప్తులు చేస్తున్నారని, బీఆర్ఎస్ పాలనలో ఒక్కసారైనా ప్రజలను కలిసారా...? వాళ్ల గోస విన్నారా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. గత రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, విభజన హామీల కోసం కేంద్రంపై పోరాడలేదని ఆయన విమర్శించారు. అధికారం పోయిందనే అక్కసు బీఆర్ఎస్ నేతల్లో కన్పిస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గడీలా పాలన కాదు.. గల్లీ బిడ్డల పాలన కావాలనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని చెప్పారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజే రెండు పథకాలు అమలు చేశామన్నారు. ఒకే సారి రుణమాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ ఐదేళ్లు చేశారని విమర్శించారు. బంగారు తెలంగాణ భ్రమలు కల్పించి రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని, పదేళ్లు దోచుకున్న 420లను గుర్తించే ప్రజలు ఎన్నికల్లో ఓడించారని సీతక్క పేర్కొన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా

# తొలి మెట్టు కార్యక్రమం అమలు

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- విద్యార్థుల విద్యా ప్రమాణాలపై వాస్తవిక నివేదికలను సమర్పించాలి
- పెద్దపల్లి మండలం అప్పన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పర్యటించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రైమరీ టీచర్స్ కాంప్లెక్స్ మీటింగ్ లో ఉపాధ్యాయులు ప్రదర్శించిన టి.ఎల్.ఎం.ద్వారా విద్యా భోధనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల విద్యా ప్రమాణాలు దృఢంగా నెలకొల్పేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని,ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే దిశగా మన పాఠశాలలు మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని,విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయుల కృషి వల్లే తొలిమెట్టు సక్సెస్ అవుతుందని, మనమంతా మన ఆత్మ సాక్షిగా,పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని,తద్వారా రాబోయేతరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల,పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని,సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు.విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల యొక్క వాస్తవిక సామర్థ్యాల ఆధారంగా బోధన చెయ్యాలని,ఉపాధ్యాయుల హాజరుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రతి ఉపాధ్యాయుడు టిఎల్ఎం ప్రణాళిక రూపొందించుకొని దాని ఆధారంగా విద్య బోధన చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు,ఉపాధ్యాయులు చేస్తున్న కృషి,కల్పించబడ్డ వసతులు,అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి తెలిసేలా ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసేలాగా చేయాలని అన్నారు.తరగతి గదిలో జరిగే బోధన విధానాన్ని విద్యార్థులు చేసే కృత్యాలనుతల్లిదండ్రులకు వాట్సప్ గ్రూపుల ద్వారా పంపించాలని తెలిపారు.ప్రతి మూడో శనివారం జరిగే పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో పిల్లల యొక్క యాక్టివిటీస్ ని తల్లిదండ్రులకు తెలియజేసినప్పుడు పాఠశాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు.ప్రస్తుతం విద్యార్థుల విద్యా ప్రమాణాలపై బేస్ లైన్ పరీక్ష నిర్వహించి,వాస్తవిక నివేదికలను సమర్పించాలని,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూరినల్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్,పాఠశాల ప్రధానఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం,సిఆర్పీలు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు దక్కిన గుర్తింపు

- 26 మంది ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం
- ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ



కాల్వ శ్రీరాంపూర్,జనవరి04:(ప్రజా కలం ప్రతినిధి)భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో జనవరి 3న నిర్వహించిన కాళేశ్వరం జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రం,పూల మాలలు,మెడల్ తో ఘనంగా సన్మానించి,సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని నిర్వాహకులు అందజేశారు.'ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ'ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న 26 మంది మహిళా ఉద్యోగులను ఉత్తమ మహిళా ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు ఎల్. శంకరయ్య తెలిపారు.వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించామన్నారు.కాల్వశ్రీరాంపూర్ మండలంలో పనిచేస్తూ కాళేశ్వరం జోనల్ స్థాయిలో ఉత్తమ మహిళా ఉద్యోగులుగా ఎంపిక కాబడిన వారు ఎన్. ప్రవళిక (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ),మాదాసు నీలిమ (ఏఎస్ఐ),ఆకెనపల్లి మమత (హెడ్ కానిస్టేబుల్),మైస రజని (కానిస్టేబుల్),అయిత శ్రీదేవి (స్పెషలాఫీసర్ కేజీబీవీ),అల్లెంకి సంధ్యారాణి (కేజీబీవీ సిఆర్టి హిందీ),కోరండ్ల శ్రీదేవి గణిత స్కూల్ అసిస్టెంట్ (యుపిఎస్ అంకంపల్లి),రొంటాల శ్రీలత స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ (జడ్పిహెచ్ఎస్ పందిళ్ళ),మంతెన శైలజ ఎస్జిటి (యుపిఎస్ కిష్టంపేట),బోనాల సునీత ఎస్జిటి (పిఎస్ కొత్తపల్లి),ఎడ్ల విజయలక్ష్మి ఎస్జిటి (పిఎస్ శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ),మారపల్లి జ్యోతి ఎస్జిటి (యుపిఎస్ మడిపల్లి కాలనీ),రొంటాల అనిత ఎస్జిటి (పిఎస్ మొట్లపల్లి),కొట్టె పల్లవి ఎస్జిజి (పిఎస్ వెన్నంపల్లి),కలవేన చంద్రకళ సిఆర్పి (స్కూల్ కాంప్లెక్స్ పెగడపల్లి),జూపాక సునీత ఏఎన్ఎం (మల్యాల సబ్ సెంటర్),లంక సరిత ఏఎన్ఎం (పందిళ్ళ సబ్ సెంటర్),ఎన్.సావిత్రి అంగన్వాడి సూపర్వైజర్ (శ్రీరాంపూర్ సెక్టార్),మేరుగు స్వాతి అంగన్వాడి సూపర్వైజర్ (వెన్నంపల్లి సెక్టార్),ఎల్.సుమలత అంగన్వాడి టీచర్ (మల్యాల), ఎం.డి.హజీర అంగన్వాడి టీచర్ (శ్రీరాంపూర్),టి.సుమలత అంగన్వాడీ టీచర్ (శ్రీరాంపూర్),సుద్దాల శ్రావణి అంగన్వాడీ టీచర్ (తారుపల్లి),ఒడ్నాల రాజమణి అంగన్వాడీ టీచర్ (తారుపల్లి),కలవేని స్వరూప అంగన్వాడీ టీచర్ (పెగడపల్లి),బండారి స్వరూప అంగన్వాడీ టీచర్ (మడిపల్లి), రేకుల జ్యోతి అంగన్వాడీ టీచర్ (గంగారం)కాల్వశ్రీరాంపూర్ మండలం నుంచి కాళేశ్వరం జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగులుగా ఎంపికై సన్మానం పొందిన మహిళా ఉద్యోగినులను ఎంపీడీవో రామ్మోహనాచారి,ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య,ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్,ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో పాటు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మహిళా ఉద్యోగినుల సేవలను కొనియాడారు.

### జిల్లా కాంగ్రెస్ లో ఏ బాధ్యత అప్పగించిన

# సమర్థవంతంగా పనిచేస్తా

**- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెదల సత్యనారాయణ**

మెట్ పల్లి,(కోరుట్ల) జనవరి 04 (ప్రజాకలం ప్రతినిధి) :ఢిల్లీ ఆఫీసులో రాహుల్ గాంధీ, కార్గే తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్



తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, జిల్లా అధ్యక్షులు పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయగా, జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ చెదలు సత్యనారాయణ కి కండువకప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దీపా దాస్ మాట్లాడుతూ చెదలు సత్యనారాయణ మల్లి కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పనిచేసి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించినందుకు అభినందించారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక బాధ్యతలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

# కుటుంబ కలహాలతో వలస జీవి మృతి

రుద్రంగి, జనవరి 03, (ప్రజాకలం ప్రతినిధి) కుటుంబ కలహాలతో చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన వలస జీవి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రుద్రంగి మం



డలకేంద్రంలో జరిగింది. వివరా ల్లోకి వస్తే చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని సూక్మ జిల్లా పొండుమ్ గ్రామానికి చెందిన పాంద్రు(32) అనే యువ కుడు రాజన్న సిరిసిల్లా రుద్రంగి మండలకేంద్రానికి గత మూడు నెలల క్రితం వలస వచ్చి కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే వివాహం జరిగి మూడు సంవత్సరాలు గడిచిన పిల్లలు కలగడంలేదని తరుచూ భార్య భర్తల మద్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలోమనస్తాపానికి గురై తాను నివాసం ఉంటున్న బాత్రూంలో ఉరివేసుకొని గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య భీమ్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ కే. రాజేష్ తెలిపారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



రుద్రంగి,జనవరి 03,(ప్రజాకలం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాల రుద్రంగిలో రాష్ట్రీయ బాల్ స్వస్త్య కార్యక్రమం మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి పౌష్టికారంతో పాటు ఆరోగ్య నియమాలు పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. గంగయ్య మరియు అధ్యాపకులు సిబ్బంది వైద్య బృందం పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ ఎంపికైన

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



పెద్దపల్లి,జనవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)ఇటీవల గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 8 వ తరగతి విద్యార్థులు బండి సాత్విక్,ఎం డి ఇమ్రాన్ లు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేతలకు స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ,జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి,పాఠశాల పేరును,మన రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆశించారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,పిఇటి లు స్రవంతి, నవీన్ పాల్గొన్నారు.

# భక్తి నృత్యాలు మనసును ఉల్లాసపరుస్తాయి

**- ఆధ్యాత్మిక నృత్యాభినందన సభలో పలువురు వక్తలు**







మెట్ పల్లి, జనవరి 04 (ప్రజాకలం ప్రతినిధి) :దేశభక్తి, దైవభక్తి నృత్యాలు మనసును ఉత్తేజపరుస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ధర్మారం అయ్యప్ప స్వామి దివ్యక్షేత్రం ఆలయ ప్రధాన గురు స్వామి ఈశ్వర్ స్వామి-సునీత దంపతుల సౌజన్యముతో మెట్ పల్లి నటరాజ నృత్య కళానిలయం నృత్య దర్శకులు పచ్చిమట్ల భూపతిగౌడ్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాలలో అయ్యప్పస్వామి జాతీయ ఆధ్యాత్మిక నృత్యాభినందన సభను నిర్వహించారు. సమాజంలో బాలురు రాణించాలంటే చదువుతోపాటు దేశభక్తి, దైవభక్తిని పెంచుకోవాలని ప్రిన్సిపాల్ కె విద్యాసాగర్ అన్నారు. నృత్యం ఒక దృశ్యకళయని, లలితకళల్లో నాట్యం సుందర కళయని, సంగీత సాహిత్యాది కళలు జీవకళలుగా గుర్తింపపొందాయని ప్రముఖపద్యకవి, మల్లినాథసూరి కళాపీఠం జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు, కవియాత్ర వ్యాఖ్యాత, సంస్కృతోపన్యాసకులు బి. వెంకట్ కవి అన్నారు. విద్యార్థులు సృజనాత్మకశక్తిని గలిగి ఉండాలని,సకలకళలవట్ల ఆసక్తిని చూపాలని నృత్య శిక్షకులు పచ్చిమట్ల భూపతి గౌడ్ అన్నారు. గతనెల 28 వ తేదీన పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలకు చెందిన 51 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లా ధర్మారం ప్రధాన పట్టణ జాతీయ రహదారిపై అక్కడి అయ్యప్పస్వామి దివ్యక్షేత్రం సన్నిధిలో మూడు కిలోమీటర్ల మేర వివిధ దేవుళ్ళ వేషధారణలతో శాస్త్రీయ,జానపద, ఆధ్యాత్మిక నృత్యాలను నర్తించారని తెలిపారు. అయ్యప్పస్వామివారి దివ్య రథోత్సవంలో,ఆరట్టు ఉత్సవములో నర్తించిన వీరి నృత్యాలకు అనేకమైన ప్రశంసలు జనులనుండి, అయ్యప్ప భక్తులనుండి వచ్చాయి.ఈ సందర్భంగా నేడు ఆధ్యాత్మిక నృత్య అభినందన సభను ఏర్పాటు చేసి, అయ్యప్పస్వామి జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులు,గురుదక్షిణగా నాట్య గురువు భూపతిగౌడ్, సహనృత్య కారుడు అబ్దుల్ ఖుదీశ్ ( లడ్డు), మేకప్ మేన్ నవీన్ లను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. నటరాజ నృత్య కళానిలయం పక్షాన భూపతిగౌడ్ ప్రిన్సిపాల్ కె. విద్యాసాగర్, ప్రముఖపద్యకవి, వ్యాఖ్యాత బి. వెంకట్, ఉపన్యాసకులు - గణేశ్, మహేశ్, రాజశేఖర్ లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. జ్ఞాపికలు, ప్రశంసా పత్రాల ప్రదానం చేశారు. వివిధ దేవుళ్ళ వేషధారణలో రాణించిన జి. ప్రణయ్ (ఊర్వశి),టి. చరణ్(రాధ),ఏ శ్రవణ్ (కృష్ణుడు),జి. శశాంక్(దుర్గాదేవి), కె. సంపత్( రాముడు)'ఏ.మణితేజ (లక్ష్మణుడు)'ఏ. హన్మంతు(సీత),కె. హరిచరణ్( ఆంజనేయుడు), పి.అజయ్ (నర్సింహ్మస్వామి),యం. వినోద్ (యమధర్మరాజు)' ఏ. ప్రణయ్(గణపతి), టి. వివేక్(శివుడు), బి. నితిన్(పార్వతి)'బి. ప్రవీణ్ (కుమారస్వామి)'యస్. అజయ్(అయ్యప్ప), కె. సంపత్( రాముడు), కోయ, రాక్షసులు, అఘోరాలు మొదలగు పాత్రధారులు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. సహాయ ప్రిన్సిపాళ్ళు- మహిపాల్ రెడ్డి, ప్రశాంతి,ఉపసంక్షేమాధికారిణి దీప్తి,ఉపాధ్యాయులు- కృష్ణబాబు, మధునయ్య, కిషోర్, శ్రీనివాస్, ప్రశాంత్, నాగరాజు, సుధాకర్, రాజ్యలక్ష్మి, షణ్ముఖీ, నీరజ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వం

**- ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్**




రామగిరి,జనవరి 04:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వం అని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ అన్నారు.ఐటీ, పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం రామగిరి మండలంలోని అధివారంపేట్,ముస్త్యాల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాని ఆర్డిఓ హనుమాన్ నాయక్,ఎంపీడీవో ఇనుముల రమేష్,ఎమ్మార్వో రామచంద్ర రావు,స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్,డీఎల్పిఓ రాంబాబు,సర్పంచులు మైదం కుమార్,రామగిరి లావణ్య నాగరాజు లతో కలిసి ప్రారంభించారు.అంతరం వారు మాట్లాడుతూ ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అన్నారు.నాడు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నేడు రాష్ట్ర మంత్రివర్యులుగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలను రూపొందించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల చిరునవ్వు కోసమే ప్రజాపాలన అభయహస్తం,ఆరు గ్యారంటీల పథకం రూపొందించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ కటం భాస్కర్,ఏ.ఈ రవికుమార్,ఏ.ఓ మోహన్,ఎంపీటీసీ లు వెండగొని ఉమ రాజయ్య,మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు,చింతల శ్రీనివాస్ రెడ్డి, మైదం బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం,కరెంట్ ఏ.ఈ,ఎపిఎం స్వరూప రాణి,అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,ఆ గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో

## ప్రవేశ పరీక్షకు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- తెలంగాణ గురుకుల విద్యాలయ ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి యం.గౌతమ్ రెడ్డి**

పెద్దపల్లి,జనవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పబడిన ఎస్సీ,ఎస్టీ,బిసి,జనరల్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాల కొరకు నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షకు హాజరవుటకు గాను జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి యం. గౌతమ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.5వ తరగతిలో ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటలకు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష అన్ని జిల్లాలలోని ఎంపిక చేయబడిన కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని,ఆసక్తి,అర్హత గల విద్యార్థిని,విద్యార్థులు ఆన్లైన్లో వంద రూపాయలు రుసుము చెల్లించి జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఒక ఫోన్ నెంబర్తో ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించవలసి ఉంటుందని,దరఖాస్తు చేసుకొను విద్యార్థిని,విద్యార్థులు 2023- 24 నందు 4వ తరగతి చదివి ఉండాలని,నాల్గవ తరగతి ధ్రువీకరణ పత్రం బోనఫైడ్ ను దరఖాస్తుతో పాటు అప్లోడ్ చేయవలసి ఉ



ంటుందని తెలిపారు.విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక పాత జిల్లా ఒక యూనిట్ గా పరిమించబడి చేయబడుతుందని,ఇతర సమాచారం కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 1800 425 45678 నందు లేదా ప్రాస్పెక్టస్ లో పేర్కొన్న సంభందిత జిల్లా ప్రధాన ఆచార్యులను సంప్రదించాలని,ప్రాస్పెక్టర్స్ కొరకు http://tswreis.ac.in, http://tgtwgurukulam.telangana.gov.in, http://mjptbcwreis.telangana.gov.in http://tgcet.cgg.gov.in లను చూడాలని యం.గౌతంరెడ్డి ఆ ప్రకటనలో సూచించారు.

### ప్రభుత్వ ఆరు గ్యారంటీల పథకాలను

## సద్వినియోగం చేసుకోవాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**





మెట్ పల్లి, జనవరి 04 (ప్రజాకలం ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు.మెట్ పల్లి పట్టణంలోని 19.21.22.24 వార్డ్ లలో ప్రజాపాలన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్య నారాయణ తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆరు గ్యారెంటీలు పథకాలను నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్క కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని 26 వార్డుల ప్రజలు 6 గ్యారంటీల పథకాలలో ఎవరికి ఏది అవసరమో దానికి రైటు ట్రిక్ పెట్టుకొని ప్రతి ఒక్కరూ,సిలిండర్,కరెంటు ,మహాలక్ష్మి ,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,గృహ జ్యోతి, చేయూత పథకాలను లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ వార్డ్ కౌన్సిలర్లు, డి ఈ, ఏ ఈ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చకుంటే ఉద్యమాలు

**- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి, జనవరి 04 (ప్రజాకలం ప్రతినిధి) :అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఉద్యమాలు చేపడతామని అందుకు పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు సిద్ధంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం వీఆర్ఏ గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గ బి ఆర్.ఎస్ కృతజ్ఞతలు సభ నిర్వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ అందరి కృషితో తాను గెలుపొందానని, ఏకతాటిపై పని చేసి గెలుపునకు కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తా అని చెప్పిన ఆరు గ్యారెంటీలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్లవిద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ నుండి తనయుడు కల్వకుంట్ల సంజయ్ ని మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు మద్దతిచ్చి గెలుపుకు సహకరించిన నియోజకవర్గ నాయకుల ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఇదే గెలుపు కొనసాగించాలని కార్యకర్తలు ఉద్దేశించి జరిగే ఎన్నికలుకూడా గెలుపు మనదే అని కార్యకర్తల ధైర్యంనింపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేసేలా మూడు నెలల పాటు టైం తీసుకోవడం జరుగుతుందని తర్వాత వాటిని నెరవేర్చకుంటే దానిపై పోరాటాలు చేయవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్య నారాయణ అన్నం లావణ్య అనిల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వసంతకు ఉత్తమ మహిళా ఉద్యోగి పురస్కారం

సుల్తానాబాద్,జనవరి 04:(ప్రజా కలం ప్రతినిధి)ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జనవరి 3న పెద్దపల్లిలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామానికి చెందిన వసంత కాల్వశ్రీరాంపూర్ మండలం మడిపల్లి గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తుంది.డి.వసంతను నిర్వాహకులు' కాలేశ్వరం జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగి అవార్డు కు ఎంపిక చేశారు.ప్రశంసా పత్రం,పూలమాలలు, మెడల్,సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేసి, ఘనంగా సత్కరించారు.బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా వసంత సేవలను గుర్తించి,జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ఎల్.శంకరయ్య, సమన్వయకర్త మాటూరి రత్నం తెలిపారు.డి.వసంత మునుముందు మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.వసంత ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రజలు,పోస్టల్ ఉద్యోగులు,మిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

ప్రజాకలం

శుక్రవారం, జనవరి 5, 2024

# ఎన్నికల నామ సంవత్సరం

2024 నూతన సంవత్సరాన్ని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలూ పొలిటికల్ వార్ ఇయర్ గానే భావిస్తున్నాయి. దేశ నేతలు, ప్రజలందరి దృష్టి రాబోయే లోక్ సభ సమరంపైనే ఉంది. 2023లో 5 రాష్ట్రాల ఎన్నికల తంతు ముగియగా.. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బీజేపీ భారీ మెజార్టీ సాధించి ఆ రాష్ట్రాలను తన ఖాతాలో వేసుకుంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగా, మిగిలిన రాష్ట్రాల్లో ఫలితాలపై హస్తం పార్టీ దృష్టి సారించింది. ఈ పాఠాలతో రాబోయే లోక్ సభ ఎన్నికలపైనే ఫుల్ ఫోకస్ పెట్టింది. మరోవైపు, జమ్మూకశ్మీర్ లో సైతం ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ ఏడాది చివరి వరకూ ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంటుందనేది కాదనలేని సత్యం. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు సైతం ఏప్రిల్ – మేలోనే ఒకేసారి నిర్వహించే అవకాశం ఉంది. అయితే, ఈ ఏడాది చివర్లో హర్యానా, మహారాష్ట్రల్లోనూ ఎన్నికలు జరగొచ్చు. ఇక జమ్మూకశ్మీర్ లో చివరిసారిగా పదేళ్ల క్రితం 2014లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. తాజాగా, ఆర్టికల్ 370 రద్దు విషయంలో కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు సెప్టెంబర్ 30, 2024లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. మరి అక్కడ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి నిర్ణయం ఉంటుందో అనేది ఉత్కంఠగా మారింది. 2023లో జరిగిన ఎన్నికల్లో 3 రాష్ట్రాల విజయంతో ఫుల్ జోష్ లో ఉన్న బీజేపీ, 2024లోనూ అదే హవా కొనసాగిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఇండియా కూటమి ప్రభావం ఉంటుందని భావించిన తరుణంలో.. ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో విజయం కమలంలో మరింత ఉత్సాహం నింపింది. ప్రధాని మోదీ మరోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బీజేపీ నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారు. అత్యంత ప్రభావవంతమైన ప్రధానిగా మోదీ మళ్లీ విజయం సాధిస్తారని భావిస్తున్నారు. అయితే, బీజేపీని ఎదుర్కోవాలంటే కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య ఐక్యతపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కమలం పార్టీ పూర్తి అధికారంలో ఉండగా, మరో 4 రాష్ట్రాల్లో అధికార పార్టీలో భాగంగా ఉంది. ఇక తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. బెంగాల్ లో టీఎంసి, జార్ఖండ్ లో జెఎంఎం, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ఆప్, తమిళనాడులో డీఎంకే అధికారంలో ఉంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ఆసక్తిగా మారాయి. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ మధ్య హోరాహోరీ వార్ సాగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టుతో జరిగిన పరిణామాల మధ్య తాము టీడీపీతో కలిసి ఎన్నికల బరిలోకి వెళ్తామన్న జనసేనాని పవన్ కల్యాణ్ ప్రకటనతో ఒక్కసారిగా పొలిటికల్ ముఖచిత్రం మారింది. వైసీపీ విముక్త ఏపీనే లక్ష్యంగా ముందుకు సాగుతామని టీడీపీ – జనసేన కూటమి స్పష్టం చేసింది. బీజేడీ కంచుకోటగా ఉన్న ఒడిశాలో ప్రస్తుతం అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ వరుసగా ఆరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో తాము చేసిన అభివృద్ధే.. బీజేపీ, కాంగ్రెస్ ల పోటీని తట్టుకుని మరోసారి విజయం సాధించేలా చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఐఏఎస్ వీకే పాండియన్ చేరికతో బీజేడీలో ఫుల్ జోష్ కనిపిస్తోంది. పూరీ జగన్నాథ్ ఆలయాభివృద్ధి, ఇతర ప్రార్థనా స్థలాల పునరుద్ధరణ, ఆధునిక పాఠశాలలు, కళాశాలల నిర్మాణం, ఒడిశా ప్రత్యేక కేటగిరీ హోదాపై తీర్మానానికి ఆమోదం వంటి వాటితో దూసుకెళ్తోంది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశాలో బీజేపీ విజయం సాధించేలా వ్యూహాలు రచిస్తున్నారు. బీజేడీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నారు. మరోవైపు, కాంగ్రెస్ సైతం పావులు కదుపుతోంది. బీజేడీ, బీజేపీ ఒకటే అని విధానాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, తెలంగాణ మాదిరిగానే ఒడిశా ఫలితం మారుతుందని ఆశాభావంతో ఉంది. కాగా, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 147 స్థానాల్లో బీజేడీ 112 స్థానాలు కైవసం చేసుకోగా, బీజేపీ 23 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ కేవలం 9 స్థానాల్లోనే విజయం సాధించింది. 2014 నుంచి, ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ ప్రాబల్యం పెరగడానికి అరుణాచల్ ప్రదేశ్ విజయం కీలకంగా మారింది. ఇక్కడ కమలం పార్టీకి కాంగ్రెస్, నేషనల్ పీపుల్స్ పార్టీ నుంచి గట్టి పరీక్ష ఎదురుకానుంది. అరుణాచల్ ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ కేసు, అవినీతి ఆరోపణలు.. అధికార బీజేపీని మరింత ఇరుకున పెట్టే అంశాలు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 60 స్థానాల్లో బీజేపీ 41, జేడీ(యూ) 7, కాంగ్రెస్ 4 స్థానాల్లో విజయం సాధించాయి. సిక్కింలో డెమోక్రాటిక్ ఫ్రంట్ కు చెందిన మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్, ప్రస్తుత సీఎం, క్రాంతికారి మోర్చా (ఎస్కేఎం) పార్టీ చీఫ్ ప్రేమ్ సింగ్ తమాంగ్ మధ్య గట్టి పోటీ నెలకొంది. 2019 ఎన్నికల్లో స్వల్ప ఆధిక్యంలో అధికారం కోల్పోయిన చామ్లింగ్.. 2024 ఎన్నికల్లో గెలవాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. అయితే, రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ ఓ ఉద్యోగ హామీతో ఇప్పటికే తమాంగ్ ఎన్నికలకు సిద్ధమయ్యారు. 32 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఎస్కేఎం 17 సీట్లు గెలుచుకోగా, ఎస్డిఎఫ్ 15 సీట్లు గెలుచుకుంది. ఈసారి హర్యానా అసెంబ్లీ ఎన్నికలు బీజేపీకి గట్టి సవాల్ గానే మారాయి. 2019లో జెజెపితో కూటమి అనంతరం బీజేపీ అధికారాన్ని నిలుపుకొంది. అయితే, నుహ్ మత ఘర్షణలు, డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఈ రెండు భాగస్వామ్య పక్షాల మధ్య విభేదాలకు దారి తీశాయి. బ్రిజ్ భూషణ్ సహాయకున్ని అధ్యక్షునిగా ఎన్నుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో కేంద్రం డబ్ల్యూఎఫ్ఐను సస్పెండ్ చేసిందనే ఊహాగానాలు వ్యాపించాయి. మరోవైపు, ఈ రెండు సంఘటనల ఆధారంగా కాంగ్రెస్, ఆప్ లు అధికార బీజేపీపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈసారి మనోహర్ లాల్ ఖట్టర్ విజయం కోసం చెమటోడ్చాల్సిన పరిస్థితి తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ 41 సీట్లు గెలిచి, 10 సీట్లు గెలిచిన దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ కు 31 సీట్లు వచ్చాయి. అన్ని పార్టీలకు మహారాష్ట్ర కీలకమైనది. 2019 ఎన్నికల సమయంలో బీజేపీ 106 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, సీఎం పదవిపై అప్పటి మిత్రపక్షమైన శివసేనతో విభేదాలు వచ్చాయి. కాంగ్రెస్, ఎన్సిపి మద్దతుతో సేన మహా వికాస్ అఘాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, గత ఏడాది జూన్‌లో శివసేన ఎమ్మెల్యే ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు ప్రభుత్వం పతనానికి దారితీసింది. కొన్ని నెలల తర్వాత, శరద్ పవార్ మేనల్లుడు అజిత్ బీజేపీతో చేతులు కలపడం ద్వారా ఎన్సీపీలో చీలిక వచ్చింది. ప్రస్తుతం సీట్ షేరింగ్, మరాఠా రిజర్వేషన్లు వంటివి కాషాయ పార్టీని ఇరుకున పెట్టే అంశాలుగా మారాయి. రాష్ట్ర జనాభాలో 33 శాతం ఉన్న మరాఠాలు ఓబీసీ రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ తో అధికార కూటమిని ఇరుకున పెట్టింది. ఈ డిమాండ్ పై ఓబీసీ గ్రూపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు కుల ఆధారిత జనాభా లెక్కలతో పాటు కోటాలో 50 శాతం పరిమితిని పెంచడం ద్వారా మరాఠాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దీంతో అక్కడ రాజకీయం ఉత్కంఠగా మారింది.




## అయోధ్య రామమందిరాన్ని ఏ శైలిలో నిర్మించారు..


# ఆలయ ప్రత్యేకతలు తెలుసా..!!

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

అయోధ్య రామమందిరం . జనవరి 22న శ్రీరామచంద్రుడి ప్రతిష్ఠ గురించి దేశవ్యాప్తంగానే కాదు..ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక చర్చగా నిలిచింది.

హిందువులంతా రామాలయ ప్రారంభోత్సవ సుముహూర్త గడియల కోసం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. రామాలయ నిర్మాణాన్ని నాగర్ సంప్రదాయ శైలిలో లో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. అవేంటో చూద్దాం. రామ జన్మభూమి ట్రస్ట్ ప్రకారం, 'రామ మందిరం మూడు అంతస్తులలో నిర్మించారు. ఇది సాంప్రదాయ నాగర్ శైలిలో నిర్మించబడింది. తూర్పు-పడమర పొడవు 380 అడుగులు, వెడల్పు 250 అడుగులు, ఎత్తు 161 అడుగులు. ప్రతి అంతస్తులో ఆలయం 20 అడుగుల ఎత్తులో ఉంది. దీనికి 392 స్తంభాలు, 44 తలుపులు ఉన్నాయి. ప్రధాన గర్భగుడిలో శ్రీ రామ్‌లల్లా విగ్రహం, మొదటి అంతస్తులో శ్రీరామ్ దర్బార్ ఉంటుంది.

1. దేవాలయం నాగర్ సంప్రదాయ శైలిలో నిర్మించబడుతోంది.
2. దేవాలయం పొడవు (తూర్పు నుండి పడమర వరకు) 380 అడుగులు, వెడల్పు 250 అడుగులు, ఎత్తు 161 అడుగులు.
3. ఆలయం మూడు అంతస్తులుగా ఉంటుంది. ఒక్కో అంతస్తు ఎత్తు 20 అడుగులు ఉంటుంది. ఆలయంలో మొత్తం 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉంటాయి.
4. ప్రధాన గర్భగుడిలో లార్డ్ శ్రీ రామ్ (శ్రీ రామ్ లల్లా సర్కార్ యొక్క దేవుడు) యొక్క బాల రూపం, మొదటి అంతస్తులో శ్రీరామ్ దర్బార్ ఉంటుంది.
5. ఆలయంలో 5 మంటపాలు ఉంటాయి: డ్యాన్స్ పెవిలియన్, కలర్ పెవిలియన్, సభా మంటపం, ప్రార్థనా మంటపం, కీర్తన పెవిలియన్.
6. స్తంభాలు, గోడలపై దేవతల మరియు దేవతల విగ్రహాలు చెక్కబడుతున్నాయి.
7. ఆలయ ప్రవేశం తూర్పు వైపు నుండి, 32 మెట్లు ఎక్కి సింఘ్‌ద్వార్ నుండి ఉంటుంది.
8. వికలాంగులు, వృద్ధుల కోసం ఆలయంలో ర్యాంప్, లిఫ్ట్ ఏర్పాటు.
9. దేవాలయం చుట్టూ దీర్ఘచతురస్రాకారపు గోడ ఉంటుంది. నాలుగు దిక్కుల మొత్తం పొడవు 732 మీటర్లు, వెడల్పు 14 అడుగులు.
10. నాలుగు మూలల్లో సూర్య భగవానుడు, భగవతి, గణపతి, శివుని నాలుగు ఆలయాలు ఉన్నాయి. ఉత్తర చేతిలో మా అన్నపూర్ణ ఆలయం, దక్షిణ చేతిలో హనుమంతుని ఆలయం ఉంటుంది.
11. పౌరాణిక కాలం నాటి సీతాకూపం గుడి దగ్గర ఉంటుంది.
12. ఆలయ సముదాయంలో ప్రతిపాదించబడిన ఇతర ఆలయాలు మహర్షి వాల్మీకి, మహర్షి వశిష్ఠ, మహర్షి విశ్వామిత్ర, మహర్షి అగస్త్య, నిషాదరాజ్, మాతా శబరి మరియు ఋషిపత్ని దేవి అహల్యలకు అంకితం చేయబడతాయి.
13. నైరుతి భాగంలో నవరత్న కుబేరు తిలపై పురాతన శివాలయం పునరుద్ధరించబడింది. అక్కడ జటాయువు విగ్రహాన్ని ప్రతిష్టించారు.
14. గుడిలో ఇనుము వాడరు. నేలపై కాంక్రీటు లేదు.
15. ఆలయం కింద 14 మీటర్ల మందంతో రోలర్ కాంపాక్ట్ కాంక్రీట్ వేయబడింది. దానికి కృత్రిమ శిలారూపం ఇవ్వబడింది.
16. ఆలయాన్ని మట్టిలో తేమ నుండి రక్షించడానికి, గ్రానైట్‌తో 21 అడుగుల ఎత్తైన స్తంభాన్ని నిర్మించారు.
17. ఆలయ సముదాయంలో మురుగునీటి శుద్ధి కర్మాగారం, నీటి శుద్ధి కర్మాగారం, అగ్నిమాపక నీటి వ్యవస్థ, స్వతంత్ర విద్యుత్ కేంద్రం స్వతంత్రంగా నిర్మించబడ్డాయి. తద్వారా బాహ్య వనరులపై కనీస ఆధారపడటం లేదు.
18. 25,000 కెపాసిటీతో ఒక యాత్రికుల సౌకర్య కేంద్రం నిర్మించబడుతోంది. ఇక్కడ యాత్రికుల సామాను, వైద్య సదుపాయాలు ఉంచడానికి లాకర్లు ఉంటాయి.
19. ఆలయ ప్రాంగణంలో బాత్రూమ్, టాయిలెట్, వాష్ బేసిన్, ఓపెన్ ట్యాప్‌లు మొదలైన సౌకర్యాలు కూడా ఉంటాయి.
20. ఆలయం పూర్తిగా భారతీయ సంప్రదాయం ప్రకారం, స్వదేశీ సాంకేతికతతో నిర్మించబడుతోంది. పర్యావరణం-నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మొత్తం 70 ఎకరాల విస్తీర్ణంలో, 70% ప్రాంతం ఎప్పటికీ పచ్చగా ఉంటుంది.



# ఆరోగ్యకరమైన జీవితంకోసం

# ద్రాక్ష తినండి.. 7 బెనిఫిట్స్ మీకోసం..

హైదరాబాద్, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

అంగూర్.. అదే ద్రాక్ష అంటే ఎవరికి ఇష్టం ఉండదు.. ద్రాక్షలో అనేక అరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే ఎన్నో లాభాలున్నాయి. ఆరోగ్యకరమైన జీవన శైలికి దోహదపడే ద్రాక్షలో ఉండే 7 ఆరోగ్యకరమైన గుణాలను చూద్దాం..యాంటి ఆక్సిడెంట్లు:ద్రాక్షలో రెస్వెరాట్రాల్, ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయ పడతాయి. ఈ సమ్మేళనాలు గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని నివారిస్తాయి. వాపు తగ్గించవచ్చు: ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ఫ్లామేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. శరీరం అంతటా మంటను తగ్గించడం సహాయ పడతాయి. ఆర్థరైటిస్ లేదా ఇతర ఇన్ఫ్లామేటరీ డిజార్డర్స్ వంటి వ్యాధులతో బాధపడేవారికి ఇది ప్రత్యేక ప్రయోజనకారిగా ఉంటుంది. గుండె ఆరోగ్యానికి ద్రాక్ష: ద్రాక్షలో పొటాషియం వంటి మూలకాలు ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయ పడుతుంది. మీ గుండెను సంతోషంగా ఉంచుతుంది. అదనంగా రెస్వెరాట్రాల్ కొలెస్ట్రాల్ స్థాయిలు , రక్త ప్రవాహాన్ని మెరుగు పరుస్తుంది. మీ గుండెను ఆరోగ్యాన్ని మరింత కాపాడుతుంది.

హైడ్రేషన్: అధిక నీటి కంటెంట్ తో ద్రాక్ష మీ రోజువారీ హైడ్రేషన్ అవసరాలకు దోహదం చేస్తుంది. జీర్ణక్రియ, ప్రసరణ, ఉష్ణోగ్రత నియంత్రణతో సహా వివిధ శారీరక విధులకు తగినంతగా హైడ్రేటెడ్ గా ఉండటం చాలా ముఖ్యం.

సహజ నిర్విషీకరణ:ద్రాక్షలో సహజమైన నిర్విషీకరణ గుణాలు ఉన్నాయి. శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయ పడతాయి. యాంటి ఆక్సిడెంట్ల ఉనికి కాలేయం, మూత్ర పిండాలు వాటి నిర్విషీకరణ ప్రక్రియలలో తోడ్పాటునందిస్తుంది.

జీవక్రియలో సహాయం:ద్రాక్షలో ఉండే ఫైబర్ జీవక్రియకు సహాయపడుతుంది. మీ ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అవి ప్రీ బయోటిక్స్ ను కూడా కలిగి ఉంటాయి. ఇవి మీ ప్రేగులలోని మంచి బ్యాక్టీరియాను పోషించి, జీర్ణ ఆరోగ్యాన్ని మరింత ప్రోత్సహిస్తాయి. కాబట్టి జీవక్రియ సజావుగా సాగాలంటే ద్రాక్షను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోండి.

ఎముకల ఆరోగ్యం: ద్రాక్షలో పొటాషియం,కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి మొత్తం ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. రెగ్యుల్ వినియోగం బోలు ఎముకల వ్యాధి వంటి పరిస్థితులను నివారించడంలో, బలమైన ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

# 70 వేల చేరువలో బంగారం

ముంబై : కొత్తేడాదిలో యెల్లో మెటల్ ధరల పెరుగుదల ప్రారంభమైంది. మూడు రోజులుగా బంగారం ధరలు స్థిరంగా కొనసాగడంతో బంగారం ప్రియులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. కొత్త ఏడాదిలోనూ పసిడి రెక్కలు కట్టుకుని ఎగురుతోంది, అంతర్జాతీయ మార్కెట్‌లో రోజురోజుకు పైపైకి చేరుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,075 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల



ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 200 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 220 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 220 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు 300 పైకి చేరింది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్ని పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలో పెరుగుదల ఉంటుందని ఇది వరకే నిపుణులు అంచనా వేశారు. 2024లో పసిడి ధరలు ఓ రేంజ్‌లో పెరగడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది చివరి నాటికి 20 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 70 వేల మార్క్‌ని చేరుకోవడం ఖాయమని అంచనా వేస్తున్నారు. దీంతో బంగారం అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది. బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ. 200 పెరగగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 220 వరకు పెరిగింది. దీంతో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 58,750 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,090కి చేరింది. మరి నేడు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం?దేశరాజధాని న్యూఢిల్లీలో బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్&ధ ధర రూ. 58,900గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,240గా ఉంది. ఇక ఆర్థిక రాజధాని ముంబయి విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,090గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ. 59,200, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,580గా ఉంది. కోల్‌కతా విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,090గా ఉంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,090గా ఉంది.తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే బుధవారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 64,090 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడ విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.64,090 వద్ద కొనసాగుతోంది. విశాఖపట్నంలో బుధవారం 22 క్యారెట్ల బంగారం ధర రూ. 58,750కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,090 వద్ద కొనసాగుతోంది.వెండి కూడా బంగారం బాటలోనే ప్రయణిస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరల్లో పెరుగుదల కనిపించింది. బుధవారం కిలో వెండి ధర ఏకంగా ఒకేసారి రూ. 300 పెరగడం గమనార్హం. దీంతో ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 78,900కి చేరింది. ఇక ముంబయిలో రూ. 78,900 వద్ద కొనసాగుతోంది. చెన్నై, హైదరాబాద్, కేరళల, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర అత్యధికగా రూ. 80,300కి చేరడం గమనార్హం.

# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

## తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



**సంప్రదించాల్సిన నంబరు: 9010972526**

## ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



## గుంత చేన్నమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి

**తలకొండపల్లి, రంగారెడ్డి, జనవరి 04:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి వెల్జాల్ గ్రామంలో గుంత చేన్నమ్మ వృద్ధాప్యంతో నిన్న సాయంత్రం చనిపోవడం జరిగింది. విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మృతురాలి కుటుంబా సభ్యులకు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు పి దశరథం, సి. లింగం యాదవ్, సిహెచ్ లక్ష్మణ్, జాఫర్, కల్వకోలు శ్రీశైలం, ఎన్ స్వామి, పి పవన్, ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి

**మహేశ్వరం,జనవరి 04, (ప్రజా కలం):** రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి గురువారం నగరంలోని రాష్ట్ర మంత్రి నివాసగృహ సముదాయం లో కలసి వారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య

**మహేశ్వరం జనవరి 04 (ప్రజా కలం):** మాజీ శాసనసభ్యులు కిచ్చన్న లక్ష్మారెడ్డిని మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్

**మాడ్గుల, కల్వకుర్తి జనవరి 04, (ప్రజా కలం):** మాడ్గుల మండల కేంద్రం జర్పులతండా గ్రామంలో ప్రజా పాలనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ అన్నారు. ప్రభుత్వం అందించే



ఆరు గ్యారెంటీలను ప్రజలు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సర్పంచ్ హీరదేవి జైపాల్ నాయక్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘువులు, ఏపీఎం, ఏపీఓ, ఏఈఓ, టీఏ సిసి, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు , యువకులు అందరూ కలిసి ప్రజా పాలనా కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.



# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తాం...

### ఆరు గ్యారంటీలను ప్రజలకు అమలు చేసే తీరుతాం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 04, (ప్రజా కలం):** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరఖాస్తు గ్రామసభలో కడ్తాల్, తలకొండపల్లి మరియు అమనగల్ మండలాలకు సంబంధించిన మహాలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం 6 గ్యారంటీల పథకాలు మరియు వివిధ డిక్లరేషన్ల పథకాలు మరియు అనేకమైన వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 6 గ్యారంటీలలో భాగంగా చేయూత పెన్షన్, రైతు భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి, విద్యా యువ వికాసం మరియు ఇందిరమ్మ ఇండ్లు అలాగే పేదల కోసం ఇందిరమ్మ పెళ్లి కానుక వంటి అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో శ్రీమతి సోనియా గాంధీ కలలుగన్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఈ ఇందిరమ్మ రాజ్యంలో సంపూర్ణ పాలన అందిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా అన్ని వర్గాల



ప్రజలకు న్యాయం చేసి అన్ని రకాల ప్రజా సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం కడ్తాల్, తలకొండపల్లి, అమనగల్ మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మన కల్వకుర్తి ప్రాంతవాసి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం మన అదృష్టమని వారి పాలనలో మన నియోజకవర్గాన్ని మరియు మన జిల్లాని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ యొక్క అభివృద్ధికి అన్ని పక్షాలు సంపూర్ణ మద్దతు తెలపాలని అన్నారు. అలాగే ఈ ఎన్నికలలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతూ రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అధిక సీట్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, స్థానిక తహశీల్దార్ ముంతాజ్ బేగం, జడ్పిటిసి దశరత్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, కడ్తాల్, అమంగల్ , తలకొండపల్లి, మండలాల ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల అధ్యక్షులు బీచ్యా నాయక్, నాయకులు వేణుపంతులు, రామ్ చందర్, భాస్కర్ రెడ్డి, బిక్షపతి, రామ చంద్రయ్య, జాంగిర్, లక్ష్మయ్య, హీరా సింగ్, క్యామ రాజేష్, భాను కిరణ్, శ్రీకాంత్, విజయ్, చందు, మహేష్, నరేష్, శ్రీశైలం, రమేష్, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.





## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన శశాంక

**రంగారెడ్డి కలెక్టరేట్ జనవరి 04 (ప్రజా కలం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 26 మంది ఐఏఎస్ లను మార్పు చేయడంతో, రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా శశాంకను నియమించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇన్చార్జి కలెక్టర్‌గా ఉన్న గౌతమ్ పోట్రూ, అడిషనల్ కలెక్టర్, కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛమించి స్వాగతం పలికారు.





## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం


**మహేశ్వరం జనవరి 04, (ప్రజా కలం):** ఎర్ర కుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. చంద్రయాన గుట్ట వైపు నుండి షహీన్ నగర్ వైపు ద్విచక్ర వాహనం ఏపీ 29 ఏఆర్ 5053 పై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఎల్లకుంట క్రాస్ రోడ్డు వద్ద శ్రీశైలం ప్రధాన రహదారి పై ఎదురుగా వచ్చిన లారీ ఏ ఏ టీ 5487 ఢీకొనడంతో ప్రమాద స్థలం లోనే మృతి చెందారు. ఈ సంఘటనపై కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని బాలాపూర్ ఇన్స్పెక్టర్ బి వెంకట్ రెడ్డి తెలిపారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ...

### రావిరాల ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

**మహేశ్వరం, జనవరి 04,( ప్రజా కలం):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావిరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా ఏ పూజిత కలెక్టర్‌గా ఫాతిమా, డీఈవోగా అక్షిత ఎంఈఓగా నిఖిల్, విద్యార్థుల స్వయం పాలన యందు విధులను నిర్వహించారు. మిగతా విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమంలో 52 మంది విద్యార్థులు ఉపాధ్యా



యులుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రఘు, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, బి శారద, స్వప్న, మనీ మంజరి, జంగయ్య, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, శ్రీహరి, భాగ్యలక్ష్మి, వీరభద్రప్ప, కనక లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి.గోవర్ధన్

**కల్వకుర్తి, జనవరి 04, (ప్రజా కలం):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో భాగంగా బేక్కర గ్రామ పంచాయతీ దగ్గర "ప్రజా పాలన కార్యక్రమమం 5న శుక్రవారం రోజున, మధ్యాహ్నం 2,గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి గోవర్ధన్ అన్నారు.గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని గోవర్ధన్ అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.



## మహేశ్వరం డీసీపీగా సునితరెడ్డి

**మహేశ్వరం, జనవరి 04, (ప్రజా కలం):** మహేశ్వరం డీసీపీగా సునితరెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిహెచ్. శ్రీనివాస్ ను తెలంగాణ ప్రభుత్వం రాజేంద్రనగర్ డీసీపీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో రాచకొండ కమీషనరేట్‌లో నార్కొటిక్స్ బ్యూరోగా విధులు నిర్వహిస్తున్న సునితారెడ్డి మహేశ్వరం డీసీపీగా బదిలీ అయ్యారు. డీసీపీ శ్రీనివాస్ విధినిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించే స్వభావంతో పాటు ముక్కుసూటిగా వెళ్లే అధికారిగా డిపార్ట్మెంట్‌లో మంచి పేరు సంపాదించుకున్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన టీపిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి

**మహేశ్వరం, జనవరి 04, (ప్రజా కలం):** సెక్రటేరియట్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను టీపిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆరు గ్యారంటీలను అమలు చేయడంపై పలు అంశాలపై మాట్లాడడం జరిగిందని అమరేందర్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ఆర్ గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు.



## అన్నా సాగర్ లో అయోధ్య శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర



ఎల్లారెడ్డి జనవరి 4 ప్రజా కలం ప్రతినిధి : అయోధ్య నుండి ఎల్లారెడ్డి మండల కేంద్రానికి వచ్చిన శ్రీరాముడి అక్షింతలు కలశాలను గురువారం అన్న సాగర్ గ్రామస్తులు పట్టణంలోని రామాలయం నుండి తీసుకెళ్లారు. అన్నసాగర్ గ్రామ పొలిమేరల నుండి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించి, అక్షింతలను ఆంజనేయ స్వామి ఆలయంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా పలువురు యువకులు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ అక్షింతలను త్వరలోనే ఇంటింటికి చేరవేస్తామని వారు తెలిపారు. అనంతరం బీజేవైఎం మండల అధ్యక్షులు పీకే నరేష్ మాట్లాడుతూ జనవరి 22 న అయోధ్యలో రామ మందిరం పూజా కార్యక్రమం ఉంటుందని, ఆ రోజు గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ కులాలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ శోభాయాత్రలో గ్రామస్తులు, పెద్దలు, మహిళలు, పిల్లలు, పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై ప్రతిపక్షాల అవాస్తవ ప్రచారాన్ని నమ్మొద్దు

### - ప్రెస్ మీట్ లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట) జనవరి 04 ప్రజాకలం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకం ప్రజాపాలనపై ప్రతిపక్ష బిజెపి, బీఆర్ఎస్ చేస్తున్న అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఎల్లారెడ్డి



ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం సాయంత్రం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే 2 గ్యారెంటీలను అమలు చేశామని, మిగతా 4 గ్యారెంటీలను త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ప్రతిపక్షాలు వీటిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గతంలో పని చేసిన భారాస ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కి నెట్టిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నేత్ర దానం మహా దానం

### లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్

గజ్వేల్: 04 జనవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి)

నేత్ర దానం మహా దానం అని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ లో స్థానిక వ్యాపార వేత్త చెన్న




రాజయ్య అకాల మరణంతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో కీర్తిశేషులు చెన్న రాజయ్య నేత్రాలను వాసన్ ఐ కేర్ హైదరాబాద్ బ్రాంచ్ గజ్వేల్ ఐ హాస్పిటల్ కిరణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, బొమ్మ రమణ మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త చెన్న రాజయ్య మరణం బాధాకరం అని వ్యాపార రంగంలో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకున్న చెన్న రాజయ్య వారి మరణం పట్ల గజ్వేల్ వాసులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చెన్న రాజయ్య నేత్రాలను దానం చేయడం గొప్ప విషయం అని ప్రతి ఒక్కరూ నేత్ర దానం కోసం ముందుకు రావాలని ఒకరి మరణానంతరం ఇద్దరి కంటి చూపుకు దారి చూపిన వారు అవుతారని నేత్ర దానం చేయాలి అనుకునే వారు లయన్స్ క్లబ్ వారిని సంప్రదించాలని కోరారు.

### నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా వైద్యాధికారి కాశీనాథ్

గజ్వేల్ నియోజకవర్గం: 04 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్



ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ క్యాలెండర్ డాక్టర్ జె. కాశీనాథ్ సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయబడింది. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చక్రధర్, ప్రధాన కార్యదర్శి చెరుకు భాస్కర్, ఉపాధ్యక్షులు భూంపల్లి రాజు, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఏ. నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, ట్రెజరర్ మంగమ్మ, జాయింట్ సెక్రటరీలు ఎన్.సురేష్, కుమార్, డి. నాగరాజు, ఎస్.ప్రభాకర్, ముఖ్య సలహాదారులు డి.సరస్వతి, శ్రీనివాస్, ఎన్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# మాటామంతి మోహన రాగం 1000వ ఎపిసోడ్ ఆత్మీయ సమ్మేళనం



గజ్వేల్: 04 జనవరి
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం స్వర మీడియా మాటామంతి మోహన రాగం 1000వ ఎపిసోడ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ పాల్గొని సమాజాన్ని ప్రభావితం చేసే చైతన్యపరిచే ఆయుధంగా మీడియా రంగం కొనసాగుతుందని మీడియా ఎప్పుడూ మంచి వైపే ఉండాలని లోక్ సత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ అభిప్రాయపడ్డారు. మోహన రాగం వెయ్యి ఎపిసోడ్ లు పూర్తి చేసుకున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 25, 30 సంవత్సరాల క్రితం ప్రజలను ప్రభావితం చేసేవి మీడియా సినిమాలు మాత్రమేనని నరసింగరావు దర్శకత్వం వహించిన మాభూమి దాసి సినిమాల ద్వారా తాను ప్రభావితం పొందానన్నారు. ఇప్పటి మీడియా డిజిటలైజేషన్ ద్వారా కొత్త పద్ధతులు వెతుక్కుంటుందని అలా రూపొందించింది స్వర మీడియా దీన్ని రూపొందించి నడిపిస్తున్న రాజేష్ బండారు రామ్మోహన్ రావు, విశ్వేశ్వరరావులకు శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి భాష ఏమైపోతుందన్న భయం మనలో ఉందని దానికి ఎలాంటి ఢోకా లేదని ఎక్కడో ఒకచోట భాషను కాపాడేవారు వుడుతూనే ఉంటారన్నారు. నివారించలేని జబ్బులు వదిలేస్తే నివారించే జబ్బులకు డబ్బు లేక వైద్యం అందక అనేకమంది పేదలు చనిపోతున్నారని అది ముమ్మాటికీ మనం చేసే పాపమే అన్నారు. జ్ఞానంతో కూడిన స్వార్థం మనదేశంలోనే ఎక్కువగా ఉందన్నారు తెలంగాణ ఎన్నికలు 8 వేల నుంచి 10 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టారని రాజకీయం అంటే ప్రజాసేవ చేసే స్థాయిలో ఉండాలి కానీ వ్యాపారాలు స్థితికి రాజకీయాలు చేరాయని దీనంతటికీ కారణం చదువుకున్న వారు ప్రశ్నించకపోవడం అని మనకెందుకు అంటూ చూస్తూ ఊరుకుంటే రేపు దేశానికి ముప్పు వాటిల్లే పరిస్థితి వస్తుందని దీని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఓట్లు వేసేటప్పుడు సరదాగా ఉత్సాహంగా ఓట్లు వేస్తున్నారని అది మన భవిష్యత్తును ఇంకొకరి చేతిలో పెడుతున్నామన్న భ్రమ మనకు లేకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. మన జీవితాన్ని శాసించే ఓర్డను ఓటుకు అమ్ముకోకుండా నిజాయితీగా నిర్భయంగా ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలుగుతామన్నారు. గెలిచిన వారందరూ ప్రజాస్వామ్యంగా గెలిచినట్టే ఓడినవారు ప్రజాస్వామ్యంలో గెలిచారు అనుకుంటున్నారని అనంతరం ధర్నాలు రాస్తారోకోలు ప్రజాస్వామ్య బద్ధంగా చేస్తున్నామన్నారు. డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుక్కునే రాజకీయ పార్టీలకు ప్రజల సంక్షేమం మీద దృష్టి ఉంటుందా అని ప్రశ్నించారు. మన మాటల ద్వారా సమాజానికి ఏదైనా ఉపయోగం ఉందంటే వారు మాట్లాడాలని సమాజానికి నష్టం జరిగే వారు మౌనంగా ఉండటమే మంచిది అన్నారు. మోహన రాగానికి విచ్చేసిన కవి పండితులకు శుభాకాంక్షలు తెలిపారు. మాభూమి దర్శకుడు బి. నరసింగరావు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం ఓ కవి చెప్పినట్టు మతములన్ని మాసిపోవును జ్ఞానం ఒకటే నిలిచి వెలుగును ఎంత సర్వస్వంబును ఎవరని వెలసిన అన్నట్టు జ్ఞానం ఒకటే చివరికి నిలుస్తుంది అన్నారు. ఒకప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు అంటే చాలా గౌరవం ఉండేదని ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు ఆ రోజుల్లోనే సలహాదారులుగా పని చేశానని ఎమ్మెల్యే అయితే బాగుండు అనుకున్నాం కాని ఈరోజు అవి బూతు పదాలుగా వినబడుతున్నాయన్నారు రాజకీయాలు పూర్తిగా భ్రష్టు పట్టి ఉన్నాయన్నారు. వినబడుతున్నాయి అన్నారు వెండి చెంచాలతో తిన్న తాను పేదోళ్ల గోసను దాసి రంగుల కల వంటి సినిమాల ద్వారా చూపిస్తూ తెలంగాణలో చైతన్యం తెచ్చినామన్నారు. గద్దర్ లాంటి కళాకారులను ప్రజానాట్యమండలి ద్వారా ప్రపంచానికి పరిచయం చేసామన్నారు. మతాలు అన్ని మంచే చేస్తాయని ఆ మంచిది మనం పెంచి పోషించాలని మోహన రాగం లాంటి స్వర మీడియాను మనం వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు వ్యవహరించిన బండారు రామ్మోహన్ రావు మాట్లాడుతూ వెయ్యి ఎపిసోడ్ లకు సహకరించిన అతిథులకు శ్రోతల కు అభిమానులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ మనం పది కాలాలపాటు చల్లగా ఉండాలంటే మనల్ని మన నవ్వే కాపాడుతుందని అది చెదిరిపోకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోమండూరి రామాచారి, ధ్యాన పల్లి సత్యనారాయణ, పాల్గొని ప్రసంగించగా ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా విశ్వేశ్వరరావు వాక్యాతగా హరిత పవన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల్లో కవులు కళాకారులను సన్మానించి మెమెంటోలు అందజేశారు.

## అభయ హస్తం పథకాలను అర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలి

గజ్వేల్ నియోజకవర్గం: 04 జనవరి
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం లోని కొల్గుర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం సర్పంచ్ మల్లం రాజు, ఎమ్మార్వో బాలరాజ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని, సంబంధించిన



దరఖాస్తులు అధికారులకు నేరుగా ఇవ్వాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరయ్య, జీడిపల్లి చంద్ర రెడ్డి, నిమ్మరాజు శ్రీకాంత్, ఇనుస్, ఆనంద్, సంతోష్, వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం హర్షనీయం

గజ్వేల్ నియోజకవర్గం: 04 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అహ్మదిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు ప్రక్రియకు శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి



నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు జవాబుదారీగా పని చేస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నేరుగా ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని, సామాన్య ప్రజలు తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునే స్వేచ్ఛను కల్పించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్, సూపరిండెంట్ జైపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏపీఓ సురేందర్, ఏపిఎం యాదగిరి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈఓ అనూష, ఏఈ ఎలక్ట్రిక్ సత్యం, కాంగ్రెస్ నాయకులు అంజా గౌడ్, పాల రాములు బాలు గౌడ్ స్వామి మరియు ఆకుల ప్రభాకర్ కొత్తపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జయప్రకాష్ నారాయణ ను కలిసిన గుడాల శేఖర్ గుప్తా



గజ్వేల్:04 జనవరి 2024
( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో మాట మంతీ మోహన రాగం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం గురువారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయ ప్రకాష్ నారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా జయప్రకాష్ నారాయణ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా శేఖర్ గుప్తా మాట్లాడుతూ జయప్రకాష్ నారాయణ ఆత్మీయంగా మాట్లాడాలని మంచి రాజకీయ విశ్లేషకుడు రాజకీయ అనుభవం కలిగిన జయప్రకాష్ నారాయణ చెప్పే మాటలు అనుసరణీయం అని యువత రాజకీయాల్లోకి రావాలని బలంగా నమ్మే వ్యక్తి జయప్రకాష్ నారాయణ అని అన్నారు

## ఘనంగా కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు



దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి జనవరి 04.

సామాజిక సేవకురాలు దుబ్బాక నియోజకర్గం బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ జన్మదిన వేడుకలను గురంవారం రాత్రి రాయపోల్ మండల కేంద్రంలో ఉమ్మడి మండల సీనియర్ నాయకులు అందిపూర్ నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా కత్తి కార్తిక గౌడ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కత్తి కార్తిక గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కేక్నను కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. పదవి ఉన్న లేకున్నా బిఆర్ ఎస్ పార్టీలోని కొనసాగుతూ పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతూ ఆమె చేపట్టిన పథకాలు అందరికీ ఉపయోగపడే విధంగా చేపట్టడం అర్సనీయమన్నారు.

కత్తి కార్తిక భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ గౌడ్, ఆంజనేయులు, ఇప్ప స్వామి, బొడ్డు నర్సింలు, కొంగరి శీను, మహేష్, సతీష్, నర్సింలు, నవీన్, బాల్ లింగం గౌడ్, కొంగరి రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మా రాతలు మారవు మా వ్యధలు తీరవు

### రేవంత్ సారూ మాకు న్యాయం చేయండి.... గుక్కెడు నీటికోసం గోస పడుతున్నాం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 04

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని ఆర్ కొత్తగూడెం గ్రామం లో దళిత బిడ్డలు గుక్కెడు త్రాగునీటి కోసం అవస్థలుపడుతున్నారు. ఇప్పటివరకు ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా స్పందించడం లేదని వాపోతున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి పోవడం తో ఆ వీధిలో నీటి సరఫరా ఆగిపోయింది. అక్కడ ఉన్న చేతి పంపు సైతం పని చేయడం లేదు. మనుషులుతో పాటు మూగ జీవాలు సైతం దాహంతో అల్లాడుతున్నాయి. ఒక్క దళిత పల్లెపై ఎందుకు కక్ష, అదే ఊళ్ళో ట్యాంకుల ద్వారా వేరే వీధిలో నీళ్లు సరఫరా చేస్తున్న పెద్దలు సరిపడా నీళ్లు ఇచ్చి దళిత బిడ్డలకు ఒకటి రెండు బిందెలు సైతం ఇవ్వకపోవడం ఏంటని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించక పోతే జిల్లా అధికారుల ద్రుష్టికి తీసుకు వెళ్తామని గ్రామస్తులు అంటున్నారు. ఏది ఏమైనా నీళ్ల కోసం పల్లెల్లో అవస్థలు పడుతున్న పేద బిడ్డలకు అవసరం తీర్చాల్సిన అవసరం అధికారులపై ఉన్నది.



# జనవరి 6 వరకు ప్రజలు దరఖాస్తులను సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### - రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41,42 వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



రామగుండం,జనవరి 04:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు జనవరి 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41,42వ డివిజన్ల యందు ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని,దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. రామగుండం పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని,ప్రభుత్వ ఆసుపత్రి పని తీరు,వైద్యం కోసం వెళితే ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న స్పందన వివరాలను ప్రజల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సైతం మౌలిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ కు ధీటుగా విద్య బోధిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలకు సూచించారు.ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ గ్యారంటీలతో పాటు,ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని,ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని,జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డుల దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ద్వారా స్వీకరించాలను,వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు,కార్పొరేటర్ లు బాలరాజు, విజయ,సంబంధిత అధికారులు, అంగన్వాడి,ఆశా కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి ఘనంగా ఎమ్మెల్యే సన్మానం



వనపర్తి జిల్లా ప్రతినిధి/ పెబ్బేరు/ జనవరి 4/ ప్రజా కలం న్యూస్ : పెబ్బేరు మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన కొండయ్య భాగ్యమ్మల కూతురు నందిని కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది.డిసెంబర్ 23వ తేదీన బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అండర్ 17 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలోక ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది నందిని.విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై వస్తు మార్గమధ్యలోని మాంటిస్సోరి పాఠశాల వద్దకు చేరుకొని క్రీడాకారిణిని సన్మానించారు.మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి చదువుతోపాటు క్రీడలపై కూడా శ్రద్ధ వహించిన పదవ తరగతి చదివే విద్యార్థిని నందినిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థినికి శాలువా పూలమాలలతో సత్కరించారు. క్రీడాకారిణికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన పిఈటి మహేష్ యాదవ్ను సైతం ఎమ్మెల్యేఅభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్,వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నాయకులు బంగారు శృతికి వినతి పత్రం అందజేత

### తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకై తమరి అభ్యర్థన..



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్/ జనవరి 4/ ప్రజా కలం న్యూస్ : ఈరోజు స్థానికంగా ప్రజలను స్థానికంగా వివరణ అడగగా పర్యాటక కేంద్రం లేదు కాబట్టి తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ఇంతవరకు వనపర్తి లో పరాటక కేంద్రం లేదు గతంలో పీర్లగుట్ట పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని మా భారతీయ జనతా పార్టీ అంతా పిలుపునివ్వడం జరిగింది కానీ ఇంతవరకు చేయలేదు కానీ ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వెలసిన తిరుమలయ్య గుట్టను పర్యాటక ప్రాంతంగా చేయాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు . మరి అదే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని పోతాము. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సభ్యుడు సబి రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బిజెపి బచ్చు రాము వనపర్తి పట్టణ ఉపాధ్యక్షుడు పీఎం రాము ఓం ప్రకాశ చారి పాల్గొన్నారు...

## ప్రజ పాలన ను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్: 04 జనవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం భాగంగా గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు గుండు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఈదుగాని శివులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం




చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం గతంలో కూడా ప్రజలకు ఇందిరమ్మ పథకం కింద భూములు పంచిన ఘనత ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల ప్రజలను ఆదరించే పార్టీ కాంగ్రెస్ అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## ఏ.టి.ఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం.....

మణుగూరు : ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం నాడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేసి మణుగూరు డివిజన్ వ్యాప్తంగా పాల్గొన్న ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చీమల సత్యం, జిల్లా ఆడిటర్ కోరెం శ్రీను, జిల్లా కార్యదర్శి పాయం రంగారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగా రవి బాబు, డివిజన్ అధ్యక్షులు పూణెం బాలరాజు, మణుగూరు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పద్దం సూర్యనారాయణ, పూనెం రామకృష్ణ మణుగూరు మండలం మాజీ ప్రధాన కార్యదర్శి పాయం సూర్యనారాయణ, పినపాక మండల ప్రధాన కార్యదర్శి వజ్జ శ్రీకాంత్, మణుగూరు మండల మహిళా కార్యదర్శి సూర్ణపాక యశోద, ఏనుగు రమాదేవి,సున్నం శ్రీదేవి, మండల కార్యవర్గ సభ్యులు కొమరం సురేష్, పినపాక మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం నారాయణస్వామి, మండల బాధ్యులు కోరెం సారయ్య, పాయం వెంకటేశ్వర్లు, మచ్చ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పీఎం విశ్వకర్మ పథకాన్ని అర్హులైన చేతి వృత్తుదారులు ఉపయోగించుకోవాలి

### - ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్



పాలేరు జనవరి 04(ప్రజాకలం న్యూస్) : నేలకొండపల్లి మండల కేంద్రము లోని గురువారం సిఎస్సి సెంటర్లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని లబ్ధిదారులతో ఆన్లైన్ చేపిచ్చే కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ పాల్గొని లబ్ధిదారులకు ఆన్లైన్ చేపించారు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు చేతివృత్తుదారులు వారిని సాధికా రించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. చేతి వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు చేయూతనివ్వాలని హస్తకళాదారులకు అవసరమైన ఆర్థిక వనరులు కల్పించాలని వారి నైపుణ్యానికి సానబెట్టి వారి ఉత్పత్తులకు తగిన మార్కెట్ సదుపాయాలు కల్పించాలని వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని వారి ఆదాయాన్ని పెంచాలని వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఎటువంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా 3 లక్షల రూపాయల వరకు 5 శాతం తక్కువ వడ్డీ తో వారికి రుణ సదుపాయం కల్పించడం అర్హులకు పనిముట్ల కోసం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తారు అని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఈ పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టారు ఈ పథకాన్ని 18 రకాల చేతివృత్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని



ఆన్లైన్లో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు చేపట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శిలు సూరేపల్లి జ్ఞాన రత్నం, పాగర్తి సుధాకర్, కిసాన్ మోర్చ మండల అ్యక్షుడు మన్నే రాధాకృష్ణ ,మైనార్టీ మొర్చ మండల అధ్యక్షుడు మొహిద్దిన్, బాజా రామకృష్ణ, కందికొండ రమణ, కంద్రబోయిన గోపి, అల్లు కృష్ణారావు, వేణుబబు ,తంగెళ్ళ గణేష్ , తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల వేతలకు తెరవేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రజా పాలన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి





వనపర్తి జిల్లా ప్రతినిధి/ పెబ్బేర్ / జనవరి 4/ ప్రజా కలం న్యూస్ : గత పదేళ్ల బి ఆర్ స్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు వేతనాల కోసం ఇబ్బందులు పడే వారిని, కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి మరి జీవనం కొనసాగించే వారిని అలాంటి గడ్డు కాలానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరవేసిందని నేటి నుంచి ప్రతినెల ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతనాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 7వ రోజు పెబ్బేరు మండలం కంచిరావ్ పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బి ఆర్ స్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి నీటి మూటలు గానే మిగిలిపోయిందని.కేవలం పాలకులు వారి స్వలాభం కోసం అభివృద్ధి మంత్రం జపించారే తప్ప గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శించారు.ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గ్రామ గ్రామాన వేల సంఖ్యలో గ్రామస్తుల నుంచి దరఖాస్తులు వస్తున్నాయని గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి జరిగి ఉంటే ఇన్ని దరఖాస్తులు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో గడపగడపకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రభుత్వ పథకాల కోసం వేచి చూడాల్సిన పనిలేదని ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చేందుకు తమ ఇంటి గడపను తడుతోందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలలో రెండు గ్యారెంటీ పథకాలను 48 గంటల్లోనే అమలు చేసిందని మిగిలిన పథకాల అమలు కోసం గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తుందని ఆయన చెప్పారు.జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని నాటి నుంచి 100 రోజుల్లోపు ప్రతి ఒక్కరి సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని ఆయన అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత తేజ వర్ధన్, వనపర్తి మండల ఎంపీపీ కిచ్చారెడ్డి, గ్రామ ఎంపీటీసీ రాధ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్, మాజీ జెడ్పీటిసి సభ్యురాలు శోభ రాందేవ్ రెడ్డి, ప్రత్యేక అధికారి మేఘారెడ్డి ఎస్ఈ జగన్మోహన్ గ్రామ నాయకులు నీలవ్ రెడ్డి.. గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పిల్లలతో పని చేయిస్తే చర్యలు

### బాలకార్మిక రక్కసి కబంధ హస్తాల నుంచి చిన్నారులకు విముక్తి కల్పిద్దాం

### పిల్లల బంగారు భవిశ్యత్తు కు బాటలు వేద్దాం

వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్/ జనవరి 4/ ప్రజా కలం న్యూస్: వనపర్తి



జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ ఆదేశానుసారం ఆపరేషన్ స్మైల్-కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ స్మైల్ కి సంబందించిన వివిద శాఖల అధికారులతో సమన్వయ సమావేశం లో జిల్లా అదనపు ఎస్.పి. శ్రీ రామదాసు తెజవత్ మాట్లాడుతూ. కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 ఏళ్లలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, నేటి బాలలే రేపటి పౌరులని. చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని. కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదివేస్తోందిని.బాలకార్మిక వ్యవస్థ. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందిని.బాల్యం ఎంతో అందమైనదని అలాంటి బాల్యం వారికి జీవితాంతం మానని గాయం, బాల కార్మికులు ఎవరైనా మీ కంట పడినా, ఎక్కడైనా పని చేస్తున్నట్లు సమాచారం ఉన్నా నేరుగా 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని అట్టి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి చిల్డ్రన్స్ హోమ్కు తరలిస్తారని, అలాగే వారిని బడికి పంపే చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ ఎస్సై శ్రీ అంజద్ మరియు ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది..

## నేరాలు నిర్మూలనపై శాంతిభద్రతల పర్యవేక్షణ కొరకే నాకబంది ప్రోగ్రాంలో తనిఖీలు

వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్ / జనవరి 4/ ప్రజా కలం న్యూస్: గురువారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 08 గంటల వరకు వనపర్తి జిల్లా శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్.ఆదేశానుసారం వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి నాకా బంది కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో నందు 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగినది.

17 వాహనాలు ఎలాంటి పత్రాలు డాక్యుమెంట్స్ లేని వాటిని సీజ్ చేయడం జరిగినది.



160 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాటిని సీజ్ చేయడం జరిగినది.

మొత్తం 192 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది

7 త్రిబుల్ రైడింగ్ వాహనాలకు ఫైన్ వేయడం జరిగినది

58 ద్విచక్ర వాహనాలకు విఠౌట్ హెల్మెట్ ఫైన్ వేయడం జరిగింది.

వనపర్తి డిస్పీ శ్రీ ఆనంద రెడ్డి మాట్లాడుతూ అదుపులోకి తీసుకున్న వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఒరిజినల్ డాక్యుమెంట్స్ చూపించి తమ యొక్క వాహనాలను తీసుకువెళ్లాలని ఆదేశించారు. నేరాల నిర్మూలన కొరకే ప్రజల రక్షణ ప్రజల భద్రతాభావం కల్పించడం గురించి నకాబంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజల రక్షణ ప్రజలతో భావం కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చే అవకాశం ఉంటుందని నాకాబంది విషయం ద్వారా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు

చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని అన్నారు. వాహనాల సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సర్టిఫికెట్లు కలిగి ఉండాలని అన్నారు.

ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే 100 డైల్ ద్వారా గాని లేక స్థానిక పోలీసులకు తెలియజేయాలి.

ఇలాంటి తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలు మరింత రక్షణ కల్పించవచ్చునని తెలిపారు...

# ట్రబుల్ షూటర్ కే ట్రబుల్స్



**కాకినాడ, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

టీడీపీలో ట్రబుల్ షూటర్, చాణక్యునిగా ముద్ర ఉన్న ఆర్థిక శాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఇలాఖాలో వివాదాలు నివురుగప్పిన నిప్పులా మారాయని తేలిపోయింది. తుని నియోజకవర్గ ఇంఛార్జీ బాధ్యతలు రామకృష్ణుడు కుమార్తె దివ్యకు అప్పగించింది పార్టీ అధిష్టానం. ఇదిలా ఉంటే నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామకృష్ణుడు, దివ్య వేదికపైనే ఉండగానే అక్కడకు విచ్చేసిన రామకృష్ణుడు చిన్నాన్న కుమారుడు యనమల కృష్ణుడు, రామకృష్ణుడు అన్న యనమల నాగేశ్వరరావు కుమారుడ రాజేష్ వర్గీయులు బాహాబాహీలకు దిగడం చర్చనీయాంశం అయ్యింది. ఇంతవరకు యనమల కుటుంబంలో ఉన్న విభేధాలు నివురుగప్పిన నిప్పులా ఉండగా ఇప్పుడు ఒకే వేదిక వద్ద వాగ్వాదాలకు దారి తీయడంతో ఒక్కసారిగా బట్టబయలయ్యాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసే పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం వేదికను కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరం శివారు గెడ్లవీడులో ఏర్పాటు చేశారు. యనమల రామకృష్ణుడు, ఆయన కుమార్తె దివ్య(నియోజకవర్గ ఇంచార్జ్) వేదికపై ఉండగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వరుస క్రమంలో వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొంత సమయానికి దివ్య వేదిక నుంచి దిగి వెళ్లిపోయారు. అయితే అక్కడకు తొండంగి మండలం నుంచి తన అనుచరులతో కలిసి యనమల రాజేష్ వచ్చి క్యూలైన్ నుంచి కాకుండా నేరుగా వేదికపైనున్న రామకృష్ణుడ్ని కలిసేందుకు వెళ్తుండగా కృష్ణుడు వర్గీయులు అడ్డుకుని వరుసగా రావాలని సూచించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రాజేష్ వర్గీయులు ముందుకు చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే రాజేష్ వర్గీయులు, కృష్ణుడు వర్గీయులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఇది కాస్త ముదిరి ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకునే వరకూ వెళ్లింది. పరిస్థితిని గమనించిన రామకృష్ణుడు, యనమల కృష్ణుడు ఇరు వర్గాల వారిని మందలించి అక్కడి నుంచి పంపిచేశారు.

తుని నియోజకవర్గం అనగానే టీడీపీలో యనమల కుటుంబం పాత్రే కీలకంగా కనిపిస్తుంది. అయితే ప్రత్యక్ష ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు పోటీ చేయడం మానేశాక ఆయన తండ్రి సోదరుని కుమారుడు అయిన యనమల కృష్ణుడుని రంగంలోకి దింపారు. 2014లో యనమల కృష్ణుడు టీడీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అయితే తుని నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా యనమల రామకృష్ణుడు తిరుగులేని నేతగా వ్యవహరించగా ఆయన స్థానంలో కృష్ణుడు నియోజకవర్గ ఇంఛార్జీగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే ఆయన స్థానంలో దివ్యను ఇంఛార్జీగా నియమించడంతో కృష్ణుడు వర్గీయులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కొంత కాలం క్రితం ఓ ఆడియో కూడా వైరల్ అయ్యింది. 40 ఏళ్ల పాటు రామకృష్ణుడి విజయం కోసం పాటుపడితే ఇప్పుడు కుమార్తెను దింపి తనకు అన్యాయం చేస్తారా..? దీనిపై ప్రశ్నించాలన్నది సారాంశం.. అయితే చంద్రబాబు సోదరులిద్దరినీ పిలిపించి పరిస్థితి చక్కదిద్దారు. దివ్య గెలుపు కోసం కృషి చేస్తామని కృష్ణుడు మీడియా వేదికగా తెలిపారు.

# ప్రేమ.. గ్యాంగ్ రేప్

## విచారణ వేగవంతం చేసిన దిశా పోలీసులు

**విశాఖపట్టణం, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

బాలికపై అత్యాచారం కేసులో దర్యాప్తు వేగవంతం చేశారు దిశ పోలీసులు. పోక్సో కేసు నమోదు చేసి ఇప్పటికే 11 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. 11 మంది నిందితులకు.. ఈ నెల 12 వరకు రిమాండ్ విధించింది కోర్ట్. మరోవైపు ఘటనకు కారణమైన కీలక నిందితులు ఇమ్రాన్, షోయబ్ కోసం? పోలీసు బృందాలు ఝార్ఖండ్ వెళ్లాయి. అటు.. నిందితులకు ఉరే సరంటూ.. మహిళా సంఘాలు ఆందోళన బాటపట్టాయి.. పోలీసులు ప్రకటన ప్రకారం.. ఒడిశా కలహండి జిల్లా చెందిన ఓ కుటుంబం జీవనోపాధి కోసం విశాఖ వచ్చింది. ఆ కుటుంబంలో పదిహేడేళ్ల బాలిక.. ఓ ఇంట్లో పెంపుడు జంతువుల పనికి కుదిరింది. అయితే.. డిసెంబర్ 17న ఇంటి కి తిరిగి రాకపోయే సరికి ఆరా తీసిన పేరేంట్స్.. ఫోర్త్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 18న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆ తరువాతి క్రమంలో బాలిక.. ఒడిశా లోని స్వగ్రామం లో ఉన్నట్టు తెలుసుకున్న పోలీసులు పేరెంట్స్ సహకారంతో విశాఖ తీసుకొచ్చారు. ఆ సమయంలో ఆ బాలిక షాక్ లో ఉంది. ఏమి చెప్పలేకపోతోంది. డిసెంబరు 30వరకు షాక్ లోనే ఉన్న బాలిక.. కోలుకుని తల్లి దండ్రులతో అసలు విషయాన్ని చెప్పింది. తనపై అఘాయిత్యం జరిగినట్టు చెప్పడంతో పేరెంట్స్ తీవ్ర ఆవేదనలోకి వెళ్లిపోయారు. 31న పోలీస్ స్టేషన్ కు వెళ్లిన పేరేంట్స్.. తన కూతురికి జరిగిన అన్యాయంపై పోలీసులకు తెలిపారు. బాధితురాలితో పోలీసులు మాట్లాడి స్టేట్ మెంట్ తీసుకున్నారు. బాలిక స్టేట్ మెంట్ తో పోలీసులే నిర్ఘాంతపోయారు. ఆమెపై విశాఖలో పలుమార్లు వేర్వేరు ప్రాంతాల్లో అత్యాచారం జరిగినట్టు బాలిక చెప్పడంతో ఆ దిశగా విచారణ ప్రారంభించారు పోలీసులు. దీంతో మిస్సింగ్ మొదలైన కేసు.. నిర్బంధం అత్యాచారం తో పాటు పోక్సో మారింది. బాధిత బాలికను పనిచేసినచోటే మార్బుల్ వర్కర్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ .. ప్రేమ పేరుతో ట్రాప్ చేశాడు. ఆ తరువాత ఆమెను మాయమాటలు చెప్పి.. ఓ గదికి తీసుకెళ్లి లోబర్చుకున్నాడు. అంతటితో ఆగకుండా తన స్నేహితుడైన షోయబ్ ను ఉసిగొలపాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆ బాలిక.. ఆర్కే బీచ్ కి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్ళింది. అక్కడ రోధిస్తుండగా.. పర్యాటకులకు ఫోటోలు తీసే ఒక యువకుడు.. ఆమెను చూసాడు. భరోసా కనిపిస్తున్నట్టు మాయమాటలో పెట్టి ఆమెను ఓ గదికి తీసుకెళ్లాడు. అక్కడ గదిలో బంధించి ఆమెపై లైంగిక దాడి చేశాడు. అంతటితో ఆగకుండా మరికొంత మంది బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వారికి.. మరి కొంతమంది సహకరించారు. ఆ తర్వాత వాళ్ళ చెర నుంచి తప్పించుకున్న తన స్వగ్రామం ఒడిస్సా కలహండి జిల్లా లోని స్వగ్రామం కు వెళ్ళిపోయింది. ఈ లోగా బాలిక కనిపించడం లేదని డిసెంబర్ 17న సాయంత్రం పేరెంట్స్ ఫిర్యాదు చేయడం.. 18వ తేదీన ఫోర్త్ టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు కూడా నమోదు చేశారు. బాలిక తన స్వగ్రామంలో ఉన్నట్టు తెలుసుకొని పేరెంట్స్ సహకారంతో విశాఖ తీసుకొచ్చారు కౌన్సెలింగ్ చేసి అప్పగించారు. ఆ తర్వాత కొద్ది రోజులకు అసలు విషయం పేరెంట్స్ గురించి చెప్పడంతో.. బాధితురాలు స్టేట్మెంట్ తీసుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. పోక్సో సహా అపహరణ, నిర్బంధం సెక్షన్లను కూడా చేర్చారు. ఫోర్త్ టౌన్ లో నమోదైన కేసును.. దిశ పోలీసులు టేకప్ చేశారు. ప్రభుత్వం కూడా దీనిపై సీరియస్ గా స్పందించింది. మహిళా కమిషన్.. ప్రత్యేక సూచనలు ఇచ్చింది. అందుకు తగ్గదుగానే పోలీసులు ఈ కేసులో స్పీడ్ అప్ పెంచారు. బాధితురాలికి ధైర్యం చెప్పడంతో పాటు.. నిందితుల వేట మొదలుపెట్టారు. ఈ ఘటనపై మహిళా సంఘాల ఆందోళన చేపట్టాయి. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. బాలికపై అత్యాచారం ఫోక్సో కేసులో 11 మంది నిందితులను కోర్టులో హాజరపరిచారు పోలీసులు. ఈనెల 12వ తేదీ వరకు రిమాండ్ విధించింది కోర్టు. 11 మంది నిందితులను సెంట్రల్ జైలుకు తరలించారు. మరో ఇద్దరు స ఇమ్రాన్, షోయబ్ కోసం పోలీసులు జార్ఖండ్లో గాలిస్తున్నారు. అత్యాచార ఘటనపై ఫిర్యాదు వచ్చిన తర్వాత ప్రభుత్వం పోలీసులు సత్వరమే స్పందించడంతో.. 48 గంటల్లోనే.. 13 మంది నిందితులలో 11 మందిని ట్రాక్ చేసి అరెస్టు చేశారు. మరో ఇద్దరిని కూడా పట్టుకొని.. స్పీడు ట్రైలర్ నిర్వహించేలా చేసి నాలుగు నెలల్లో శిక్ష పడేలా చూస్తామని అంటున్నారు పోలీసులు.

# 100 రోజుల ప్లాన్ లో టీడీపీ

**విజయవాడ, జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టుంది. "రా... కదలిరా' పిలుపుతో 5 నుంచి జనంలోకి చంద్రబాబు వెళ్లనున్నారు. 5 నుంచి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 22 పార్లమెంట్ల పరిధిలో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. టీడీపీ-జనసేన సంయక్తంగా నిర్వహించే ఈ సభలకు చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ హాజరవుతారు. టీడీపీ జనవరి నెల ఎన్నికల ప్రచార షెడ్యూల్ ను ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. 4వ తేదీన పార్టీ జాతీయ కార్యాలయంలో చంద్రబాబు చేతులమీదుగా 'జయహో బీసీ' ప్రారంభం అవుతుంది. బీసీల్ని ఈ ప్రభుత్వం, జగన్ రెడ్డి ఎంత దారుణంగా వంచించారో, ఎంతగా వారిపై దమనకాండ సాగిస్తున్నారో ప్రతి బీసీ కుటుంబానికి తెలియచేసి బలహీనవర్గాల్లో చైతన్యమే లక్ష్యంగా టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తోంది. టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం ఆధ్వర్యంలోకార్మికుల్లో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేయనున్నారు. 56 నెలల నుంచీ విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి అవినీతిపరు లు, అసమర్థులు, నేరస్తుల్ని పెంచి పోషిస్తున్నాడని, వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎటు చూసినా విధ్వంసాలు, విద్వేషాలు, వైఫల్యాలు తప్ప, భూతద్దంలో వెతికినా కూడా ఎక్కడా ఒక మంచిపని కానీ, విజయం కానీ కనిపించవని, భస్మాసురుడి లా జగన్ రెడ్డి మొత్తం రాష్ట్రాన్నే విధ్వంసం చేశాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజ రాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా రాబోయే 100 రోజుల్లో నిర్విరామంగా టీడీపీ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 100రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. చివరిదశకు చేరిన జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు ముగింపు పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ 100రోజుల్లో ఈ ప్రభుత్వం, జగన్ రెడ్డి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావడానికి టీడీపీ నిర్విరామంగా కార్యక్రమాలు చేపట్టనుంది. టీడీపీ చేపట్టబోయే కార్యక్రమాల్లో ముందుగా మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయం సమీపంలోని కన్వెన్షన్ సెంటర్లో పంచాయతీ రాజ్ వర్క్ షాపు నిర్వహించబోతున్నా. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఆహ్వానం పంపించాం. వారందరి సమక్షంలో ఈ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను ఏవిధంగా నిర్వీర్యం చేసిందో, జగన్ రెడ్డి ఏ విధంగా పల్లెల్ని నాశనంచేస్తాడో తెలియచేస్తాం. తాము చెప్పే అంశాలను స్థానిక ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు తెలియచే స్తే, ఈ ప్రభుత్వానికి కాలం చెల్లినట్టే. అలానే టీడీపీ ప్రభుత్వ రాగానే పంచాయతీల బలోపేతానికి, పునర్వైభవానికి ఎలాంటి చర్యలు తీసుకుంటామో, ఏ విధమైన కార్యాచరణ అమలుచేస్తామో కూడా ఈ వర్క్ షాపులో తెలియచేస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్ రెడ్డి తన పాలనలో బీసీ లను దారుణంగా వంచించాడని అచ్చెన్నాయుడు ఆరోపించారు. వారిపై తప్పుడు కేసులు పెట్టి, చిత్రహింసలకు గురిచేయించాడు. తన దుర్మార్గాలు ప్రశ్నించిన బీసీలను దారుణంగా చంపించా డు. 4 సంవత్సరాల 7 నెలలుగా ఈ ముఖ్యమంత్రి బీసీలపై దమనకాండ సాగిస్తున్నాడు. బీసీలుగా పుట్టడమే తప్పు అన్నట్టు వారిపై తన పైశాచికత్వం ప్రదర్శిస్తున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లకు 10శాతం కోత పెట్టాడు. 16వేలకు పైగా పదవుల్ని బీసీలకు దక్కకుండా చేశాడు. ఉత్తుత్తి కార్పొ రేషన్లు పెట్టి బీసీలను ఉద్ధరిస్తున్నట్టు కల్లబొల్లి మాటలు చెబుతున్నాడని మండిపడ్డారు. బీసీ మంత్రుల్ని ఉత్సవవిగ్రహాల కంటే దారుణంగా తయారుచేశాడు. ఇవన్నీ అందరికీ అర్థమయ్యేలా తెలియచేయడానికి టీడీపీ ఆధ్వర్యంలో 'జయహో బీసీ' కార్యక్రమాన్ని 4వ తేదీన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రారంభించబోతున్నారు. 4వ తేదీ నుంచి ప్రతి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో కార్యక్రమం జరుగుతుంది. అలానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి బీసీ ఇంటి తలుపు తట్టేలా 'జయహో బీసీ' దిగ్విజయంగా కొనసాగు తుందని తెలిపారు.

5వ తేదీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజల్లోకి వెళ్లనున్నారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా ఆయన పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. దానిలో భాగంగా 5వ తేదీన 'రా..కదలిరా' పేరుతో కొత్త కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లనున్నా రు. 5వ తేదీన ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో తొలి సభ జరగనుంది. 5వ తేదీ నుంచి 29వ తేదీవరకు 22 పార్లమెంట్ నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించబోతున్నాం. రోజుకి 2 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. ప్రతిసభకు లక్షలాది ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ఏపీ ఒక నూతన నవోదయం చూసేందుకు టీడీపీ-జనసేన పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయి. రెండుపార్టీల కలయి కను, అవి నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు అమితంగా ఆదరిస్తున్నారని అచ్చెన్నాయుడు తెలి?పుర.

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభల వివరాలు...

5వ తేదీన : ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో..

6వ తేదీన : విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు, నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ఆచంట.

9వ తేదీన : తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఆళ్లగడ్డ.

10వ తేదీన : విజయనగరం పార్లమెంట్ పరిధిలోని బొబ్బిలిలో, కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తుని.

18వ తేదీన : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వర్ధంతిని మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని గుడివాడ లో భారీస్థాయిలో సభ నిర్వహించనున్నాం

19వ తేదీన : చిత్తూరు పార్లెమంట్ పరిధిలోని జీడీ నెల్లూరు, కడప పార్లమెంట్ పరిధిలోని కమలాపురం

20వ తేదీన : అరకు పార్లమెంట్ పరిధిలోని అరకులో, అమలాపురం పార్లమెంట్ పరిధిలోని మండపేట.

24న : రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పీలేరు, అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉవరకొండ.

25న : నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని కొవ్వూరు, కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పత్తికొండ అసెంబ్లీలో.

27న : రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని గోపాలపురం, గుంటూరు పార్లమెంట్ లోని పొన్నూరు అసెంబ్లీలో.

28న : అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని మాడుగుల, శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని టెక్కలిలో..

29 వ తేదీన : ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఉంగుటూరు, బాపట్ల పార్లమెంట్ చీరాల నియోజకవర్గంలో భారీ బహిరంగ సభలు నిర్వహించబోతున్నాం. టీడీపీ ? జనసేన కలిసే సభల్ని నిర్వహిస్తున్నాయి. చంద్రబాబుతో పాటు, పవన్ కల్యాణ్ కూడా కొన్ని సభలకు హాజరవుతారు. తెలుగుదేశంలో చేరడానికి చాలామంది అధికారపార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారు. కానీ తామే ఆచితూచి వ్యవహరిస్తున్నాం. పార్టీలో చేరికలకు సంబంధించి రెండు కమిటీలు వేశాం. కమిటీల అభిప్రాయాలు, అధినాయకుడి నిర్ణయమే అంతిమం. పార్టీ నేతలతో సంప్రదించాకే కొత్తవారి చేరికపై స్పష్టమైన నిర్ణయానికి వస్తాం. ఒక వారంలో తెలుగుదేశంలో చేరేఇతర పార్టీలనేతలపై ఒక స్పష్టత వస్తుంది. సొంత పార్టీ నాయకులకే ఈ ముఖ్య మంత్రిపై విశ్వాసం లేదు.

ఈ రోజో, రేపో తనపార్టీ అభ్యర్థుల జాబితా విడుదల చేస్తున్నానన్నాడు.. మరలా పిల్లిలా వెనకడుగు వేశాడని ఎద్దేవా చేశారు. టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం తర్వలోనే బస్సుయాత్ర చేపట్టనుంది. దానికి సంబంధించిన పోస్టర్ ను ఇప్పుడు ఆవిష్కరిస్తున్నాం. టీ.ఎన్.టీ.యూ.సీ నేతలు అన్నిరంగాల కార్మికులతో మాట్లాడి, టీడీపీ ప్రభుత్వంలో కార్మికులకు జరిగిన మేలు..ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి చేసిన మోసాల్ని వివరిస్తారు." అని అచ్చెన్నాయుడు తెలిపారు.

# కోడి పందాల నిర్వహణకు రెఢీ



**కాకినాడ,జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):**

సంక్రాంతి పండగ నేపథ్యంలో ఈ ఏడాది కూడా జూదరులు కోడిపందేల నిర్వహణకు సై అంటున్నారు. ఎన్నికల సంవత్సరం కావడంతో రాజకీయ బరులు రెడీ అవుతున్నాయి. గతేడాది మాదిరిగానే ఎక్కడికక్కడ బరులు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికే కొన్నిచోట్ల భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అధికార పార్టీ నేతల సమక్షంలో ఈ పందేల నిర్వహణకు ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొందరు స్థానిక ఎంఎల్ఎలు, నేతల నుంచి నిర్వాహకులు అన్ని రకాలుగా మద్దతు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. బరులకు సంబంధించి భారీ మొత్తంలో మామూళ్లు కూడా సమర్పించుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐ.పోలవరం, కాట్రేనికోన, మలికిపురం, సఖినేటిపల్లి, పి.గన్నవరం, రావులపాలెంలో ఈ ఏడాది భారీ బరుల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వీటికి అనువైన స్థలాలను నిర్వాహకులు ఎంపిక చేసుకునే పనిలో ఉన్నట్టు సమాచారం. కాకినాడ జిల్లాలో పిఠాపురం, గొల్లప్రోలు, తుని, ప్రత్తిపాడు, పెద్దాపురం, జగ్గంపేట, తొండంగి, కరప, కాజులూరు మండలాలు, తూర్పుగోదావరి జిల్లాలో నిడదవోలు, కొవ్వూరు, గోకవరం, రాయవరం తదితర ప్రాంతాల్లో బరుల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. నూతన సంవత్సర వేడుకలు కూడా కొన్ని ఈ బరుల ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు అనుమతులు తీసుకున్నట్టు సమాచారం. సంక్రాంతి పండగ మూడు రోజులూ పలు ప్రాంతాల్లో ఫ్లడ్ లైట్ల వెలుతురులో కూడా కోడిపందాలు జోరుగా సాగుతాయి. ఒక్కో బరి వద్ద రోజుకి 20 రౌండ్లలో కోడి పందేలు జరుపుతారు. ఒక్కో రౌండ్కు చిన్న బరుల్లో రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు, పెద్ద బరుల్లో రూ.5 నుంచి 20 లక్షలు, రాష్ట్ర స్థాయి బరుల్లో రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్లు చేతులు మారతాయి. గత సంక్రాంతికి రూ.250.కోట్లకుపైగా నగదు చేతులు మారింది. గత సంక్రాంతికి భీమవరం, కోనసీమ జిల్లా, హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, విశాఖ తదితర ప్రాంతాల నుంచి సైతం పందేల్లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కాకినాడ రూరల్, తాళ్లరేవు బరుల వద్దకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, సినీనటులు హాజరై పందేల్లో పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా పందెం కోళ్ల అమ్మకాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఎక్కువగా జగ్గంపేట, ఏలేశ్వరం, కోటనందూరు, కోనసీమలో రావులపాలెం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తూర్పుగోదావరిలో నిడదవోలు, కొవ్వూరుల్లో ఎక్కువగా పందెం కోళ్ల పెంపకందారులు ఉన్నారు. ఎనిమిది నెలల క్రితం నుంచే ఈ కోళ్ల పెంపకంలో వారు బిజీ అయ్యారు. ప్రస్తుతం సీజన్ కావడంతో కోళ్లను విక్రయిస్తున్నారు. ఒక్కో పందెం కోడి రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకూ విలువ చేసేవి ఉన్నాయని పెంపకందారులు చెబుతున్నారు. ఈ సీజన్లోనే ఎక్కువగా కోళ్లు అమ్మకాలు ఉంటాయని, తమ వద్దకు రాజకీయ నాయకులు సైతం పందెం కోళ్ల కోసం వస్తుంటారని నిర్వాహకులు చెబుతున్నారు.

# భారీగా తగ్గిన రబీ సాగు

ఏలూరు : రబీ సేద్యం కూడా తరుగులోనే ఉంది. డిసెంబర్ ఆఖరొచ్చినా సాగు సాగట్లేదు. ఇప్పటికి కావాల్సిన సాధారణ సాగు విస్తీర్ణంలో పదకొండు లక్షల ఎకరాలు తక్కువ నమోదైంది. వరి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, అన్నీ తక్కువే సాగయ్యాయి. కరువు, వర్షాభావం, డ్రైస్పెల్స్ మూలంగా ఈ తడవ ఖరీఫ్లో పాతిక లక్షల ఎకరాలు సేద్యం లేక బీడు పడ్డాయి. సాగైన పంటలూ దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో వచ్చిన మిచౌంగ్ తుపాను పండిన కాస్తంత పంటనూ ఊడ్చేసింది. ఖరీఫ్ నష్టాల నుంచి బయట పడేందుకు రైతాంగం రబీ పంటలపై ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రాజెక్టుల్లో నీటి కొరత కారణంగా సాగుకు నీరివ్వబోమని చాలా చోట్ల ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలు వేయాలని సూచించింది. సబ్సిడీపై విత్తనాలిస్తామని హామీ ఇచ్చింది. అయినప్పటికీ రబీ సాగులో అంతగా పురోగతి లేదు. రాష్ట్రంలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 56 లక్షల ఎకరాలు కాగా డిసెంబర్ 27 వరకు 19 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. సీజన్ నార్మల్లో 34 శాతమే సాగు నమోదైంది. కాగా ఈపాటికి సాగు కావాల్సిన విస్తీర్ణం 30.87 లక్షల ఎకరాలు. ఆ ప్రకారం చూస్తే 62 శాతం పంటలు సాగయ్యాయి. కాగా నిరుడు ఇదే సమయానికి 26.50 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. గతేడాది కంటే ఈ మారు ఏడు లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. రబీలో ఆహార ధాన్యాలు ఎక్కువ వేస్తారు. వరి, శనగ, మినుము, మొక్కజొన్న, పెసర, జొన్న సాగు అధికం. ఈ పంటలు సైతం తగ్గాయి. వరి 15 శాతం, శనగలు 51 శాతం, మినుములు 44 శాతం, పెసలు 22 శాతం, మొక్కజొన్న 33 శాతం, జొన్నలు 52 శాతం సాగయ్యాయి. వాణిజ్యపంట పొగాకు ఈ తడవ కొంత వరకు బానే పడింది.

ఇప్పటికి 92 శాతం వేశారు.

రబీ కాలం అక్టోబర్ నుంచి మొదలైంది. ఇప్పటికి మూడు మాసాల సమయం పూర్తయింది. రబీ పంటలకు ఇదే అదను. సరిగ్గా ఇప్పుడే వర్షాభావం తిష్టవేసింది. మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రబీ పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తిరిగి విత్తుకోవాల్సి వచ్చింది. సాధారణంగా రబీ సాగులో సింహభాగం డిసెంబర్తోనే ముగుస్తుంది. వరి, మరికొన్ని పంటలు జనవరి, ఫిబ్రవరిలో సాగవుతాయి. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో కేవలం వరి నాట్లు మాత్రమే మార్చి రెండవ వారం వరకు పడతాయి. ప్రస్తుతం నెలకొన్న ధోరణి చూస్తుంటే రబీలో సైతం సాధారణ సాగును చేరే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో మాజీ మంత్రి సోమిరెడ్డి

నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం దమ్మాయిపాలెం గ్రామంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళు తూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమశిల జలాశయం ఆయకట్టు రెండో పంట పేరుతో సుమారు 30 టీఎంసీల నీటిని వృధా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి అయినా అంబటి రాంబాబు కనీసం వృధా అయిన నీటిపై ఒక్క సమీక్ష నిర్వహించకపోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. తుఫాన్ గ్రామంతో అనేక గ్రామాలు విలవిలలాడితే నష్టపరిహారం చెల్లించడంలో గిరిజనులకు దళితులకు బీసీలకు పరిహారం అందలేదన్నారు. దళితులపై బీసీలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కాపాట ప్రేమ తప్ప నిజమైన ప్రేమ లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పై ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేశారు.

## క్రీడోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం



జిట్ట బాలకృష్ణారెడ్డి జిట్టా రాధమ్మ ల ఫౌండేషన్ సహకారంతో సంక్రాంతి సంబరాల జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో శేక్ హమీద్ పాష,బెల్లి చంద్రశేఖర్ యాదవ్, దత్తాయిపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్,కాసాని వినోద్, వంకరి ప్రసాద్, వంకరి రమేష్, భాను ప్రసాద్ వెంకటేష్, మేకల ప్రవీణ్ యాదవ్, బోయిన క్రాంతి, తదితరులు పాల్గొన్నారు

## రేషన్ షాపుల్లో ఫోర్టిఫైడ్ రైస్

తుర్కపల్లి(ప్రజాకలం)

ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం తో పాటు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కలిపి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తహసిల్దార్ దేశనాయక్ అన్నారు. గురువారం




తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఆయన గ్రామస్తుల సమక్షంలో బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రేషన్ బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని తెలపడంతో ఆయన వెంటనే రేషన్ డీలర్ ను పిలిపించి అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న రేషన్ బియ్యంలో ఉన్నత ప్రమాణాల ద్వారా పరీక్షించబడిన, ఫోర్టిఫికేషన్ ద్వారా అవసరమైన సూక్ష్మ పోషకాల నమోదు కలిగిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు .ఇట్టి బియ్యం లో బి12, పోలిక్ యాసిడ్ ,రక్తహీనత నివారణలో తోడ్పడుతుందని మెరుగైన పోషణనిస్తుందని అన్నారు .ప్రజలు ఈ బియ్యాన్ని చూసి ప్లాస్టిక్ బియ్యం మాదిరిగా ఉన్నాయని అపోహ చెందకుండా దుష్ప్రచారాన్ని కూడా చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, రేషన్ డీలర్ నవీన్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సభలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి కోరారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి ,నాగాయపల్లి, గోపాలపురం ,కొండాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఐదు గ్యారంటీల



పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డు ఉన్న లేకున్నా దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ ఆరు తారీకు వరకు ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్,తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో మానే ఉమాదేవి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏవో దుర్గేశ్వరి ,పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూ శాఖ ఉద్యోగులు ,వ్యవసాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

## రైతులు ప్రాజెక్ట్ నీటిని సద్వినియోగం చేసుకొని 'అధిక దిగుడులు సాధించాలి'

### - పోచారం ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట) జనవరి 04 ప్రజా కలం ప్రతినిధి : రైతులు పోచారం ప్రాజెక్టు నీటిని సద్వినియోగం చేసుకొని మంచి పంటలు పండించి అధిక దిగుబడులు సాధించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆకాంక్షించారు. గురువారం మండలంలోని పోచారం గ్రామ శివారులో గల పోచారం ప్రాజెక్టు నుండి గేట్లు ఎత్తి యాసంగి సీజన్ కు కావలసిన సాగు నీటిని విడుదల చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ప్రాజెక్టు వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి నీటిలో పువ్వులు వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని రైతులు నీటిని వృధా చేయకుండా చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నీటి విడుదల ఏప్రిల్ నెలాఖరు వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్, నీటిపారుదల శాఖ డిఈ వెంకటేశ్వర్లు, పోచారం గ్రామ సర్పంచ్, ఎంపీపీ రాజదాసు, జడ్పిటిసి మనోహర్ రెడ్డి, ప్రాజెక్టు చైర్మన్, రైతు సంఘం నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయాలి

### అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ.



**వెంకటాపూర్ (రామప్ప): జనవరి04 (ప్రజాకలం)**

గురువారం రోజున అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు గురించి అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మనకు వచ్చే ప్రతి దరఖాస్తును కంప్యూటర్లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాల పై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని ఆమె పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు అందించాలని, దరఖాసుదారులు ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రశీదు ఫారంలో టిక్కులు పెట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎంపీపీ ఎస్ లక్ష్మీదేవిపేట,జెడ్ పి హెచ్ ఎస్ లక్ష్మీదేవిపేట ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి కార్యచరణ రూపొందించుకొని ఆ ప్రకారంగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు స్లిప్ టెస్టులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.తదుపరి నల్లగుంట గ్రామ వద్ద నున్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రం లోని మౌలిక సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన....

### తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్ నాయక్.




**ములుగుప్రతినిధి, జనవరి04(ప్రజా కలం ):**

మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ దేవతలను దర్శించుటకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్ నాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేడారం జాతర అధికారి డాక్టర్ అలెం అప్పయ్య అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య అధికారుల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ సంచాలకులు రవీందర్ నాయక్ మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జాతర సమయంలో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. మేడారం జాతర ఎంతో ప్రత్యేకమైనదని జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారని,ఇలాంటి ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అతి ముఖ్యమని అన్నారు.

జాతర సమయంలో విధులలో ఉండే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన నోడల్ అధికారి డాక్టర్ అలేం అప్పయ్య మాట్లాడుతూ మేడారం జాతరలో విధులు నిర్వహించడానికి అంత సంసిద్ధం చేసుకుంటున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్య అధికారుల సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. వివిధ జిల్లాల్లో పనిచేసే వైద్య అధికారులను జాతర సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ సంచాలకులను కోరడం జరిగింది.

గతంలో జరిగిన జాతరలను దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు జరగబోయే జాతరలో 9విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, 2022 లో జరిగిన జాతరలో రెండు లక్షల మంది భక్తులకు పైగా ఓపీ సేవలు అందించామని 2024 లో జరిగే జాతరకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమణ, డాక్టర్ మధుసూదన్,డాక్టర్ శిరీష , డాక్టర్ అంబరీష్,ములుగు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి కుటుంబానికి 'ఆరు గ్యారంటీలు'

# తప్పకుండా అందిస్తాం

### - నాగిరెడ్డిపేట 'ప్రజా పాలన' కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు




ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట) జనవరి 04 ప్రజాకలం ప్రతినిధి : అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను తప్పకుండా అందజేస్తామని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు అన్నారు. గురువారం నియోజకవర్గం లోని నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలు కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ ఆరు గ్యారంటీలను ఎలాంటి అవినీతి లేకుండా ప్రతి నిరుపేద కుటుంబానికి అందించడమే తమ లక్ష్యం అన్నారు. అధికారులు ప్రజల నుండి ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి ఇబ్బందులు కల్పించకుండా తీసుకోవాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పకుండా చేసి చూపిస్తుందన్నారు. ప్రజాపాలన దరఖాస్తులను ఈ నెల 6 వ తేదీ సాయంత్రం వరకు అధికారులు స్వీకరిస్తారని, ప్రజలు అప్పటిలోగా తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందించాలని సూచించారు. అంతకుముందు మండలంలోని మాసానిపల్లి, బెజుగం చెరువు తండా గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆయా గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపీపీ దివిటి రాజదాసు, జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి కు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపిన ఉద్యోగులు

**వెంకటాపూర్(రామప్ప)జనవరి04(ప్రజాకలం):**

గురువారం రోజున ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




కర్నాటి వరుణ్ రెడ్డి ములుగు జిల్లా లలో మొదటిసారిగా ములుగువచ్చినారు వారికి ములుగు జిల్లా 327 యూనియన్ విద్యుత్ కార్మిక నాయకులు వారిని కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపి ఆక్సిజన్ ప్లాంటును బహూకరించినారు. ఈ కార్యక్రమంలో లో ములుగు జిల్లా నాయకులు డి. రామచంద్రయ్య,ఉదయ భాస్కర్,కోడెల సత్యనారాయణ,డివిజన్ నాయకులు రాజేష్,ఎం. వేణు,విష్ణు మరియు కార్మికులందరూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ జనవరి04(ప్రజాకలం):**

వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు హైదరాబాద్ లో గుర్రం లక్ష్మారెడ్డి కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శు




భాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల పరిధిలోని టేకుల సోమరం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల సంస్థలో ఎంపీటీసీ నోముల మల్లేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,కందుల నరేష్,సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,కందుల మహేష్,కడిరెని మురళి,దేశబోయిన బాల స్వామి,కందుల రాకేష్,జంగం శంకరయ్య,మహ్మద్ జాని,గాడిపల్లి యాదయ్య,అంబటి రఘు,నోముల శేఖర్,హరిబాబు,నోముల ప్రవీణ్,జువ్వగాని మహేష్,ప్రవీణ్,పాశం రాజేందర్ రెడ్డి,పంతంగి శ్రీను,బాలరాజు,జువ్వగాని రాజు,షానుర్,రవిశంకర్ సంపత్,కందుల మహేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిమాయి జయంతికి క్రియాశీల యోధులకు సన్మానం

ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 04

బుధవారం సాయంత్రం ముంబై పరేల్ లోని టెక్నికల్ స్కూల్ హాల్లో "లోకాంచే దోస్త్" సంస్థ ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి సావిత్రిమాయి పూలే ఉత్సవం నిర్వహించారు. ఇందులో సమాజంలోని పలు క్రియశీల కార్యకర్త యోధులకి ఘనంగా సన్మానించారు. ఉత్సవానికి అథితులుగా ప్రముఖ మానవతవాది సానోబర్ కేశవర్, రైల్వే స్టేషన్ మాస్టర్ సంతి శంకర్ మీనా, మహిళనేత్రి మంగళ తాయి,



శరత్ కదం, సుమెద్ జాదవ్, గాయకులు సలీం సాబువాల, జర్నలిస్ట్ మూల్ నివాసి మాలజీ చేతుల మీదుగా ఇంట్లో పనిచేసే మహిళ సేవకురాలుల పోరాటంలో ఉన్నవారికి, ఆంగన్వాడి కార్మికుల ఉద్యమంలో ఉన్నవారికి, బహుజన కవులు రచయితలకు సావిత్రి జీవిత చరిత్ర పుస్తకం, గౌరవ సర్టిఫికెట్, పుష్పగుచ్చాం ఇచ్చి సత్కరించారు. ఆరంభంలో సభకు ప్రస్తావన జ్యోతి బడెకర్ చేయగా, కళాకారులు అధితి సాత్పుతే, ప్రవీణ్ మసుల్కర్, కునాల్ కాంబ్లె, జ్ఞణేష్ పాటిల్, సందేశ్ గైక్వాడ్, సంధ్య ఫన్సెకర్ తదితర్లు సావిత్రిమాయి రాజ్యమాత జిజావు మాత రమాయి లపై పాటల మహాజల్సా నిర్వహించారు. దీనికి డాక్టర్ ప్రాజక్త లాడే సమన్వయకర్తగా వ్యవహరించగా, కార్యక్రమానికి వ్యాఖ్యాతగా లోకాంఛే దోస్త్ చీఫ్ రవి బిలాని, రాజు శిర్ధాన్కార్ చేశారు.

## ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్ నియోజకవర్గం: 04 జనవరి 2023 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలం కొల్గుర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలు గురువారం కొల్గుర్ గ్రామంలో సర్పంచ్ మల్లం రాజు, ఆర్డీవో బన్సీలాల్, ఎమ్మార్వో బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమ కు కావలసిన ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు అధికారులకు నేరుగా ఇవ్వాలని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.








## నిర్మాత కష్టాలు చెప్పిన హీరోయిన్!

హీరోయిన్ కం నిర్మాతగా రాణిస్తోంది తాప్సీ పన్ను. అమ్మడు బాలీవుడ్ జర్నీని డిఫరెంట్ గా ప్లాన్ చేసుకుని ముందుకు సాగుతుంది. తొలుత హీరోయిన్ గా అక్కడ సినిమాలు చేస్తూ బిజీ అయింది. అటుపై నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది. పరిమిత బడ్జెట్ లో సినిమాలు నిర్మించడం మొదలు పెట్టింది. ఓటీటీ లాంటి ప్లాట్ ఫామ్స్ అందుబాటులో ఉండటంతో కంటెంట్ ని మార్కెట్ డిమాండ్ ని బట్టి విక్రయిం చడం..అందు లో లాభనష్టాలు ఇలా అన్నింటి గురించి తెలుసుకుంది. తాజాగా చిన్న సినిమాల నిర్మాణం ఎలా ఉంటుంది? ఓటీటీలో రిలీజ్ చేస్తే వాటి పరిస్థితి ఏంటి? హిట్ కంటెట్ కి మార్కెట్ లో ఎలాంటి డిమాండ్ ఉంటుంది? ఫ్లాప్ అయితే పరిస్థితి ఏంటి? వంటి అంశాలపై తాప్సీ తన అనుభవాల్ని షేర్ చేసుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. చిన్న బడ్జెట్ సినిమాలు ఓటీటీ ద్వారా కేవలం నిర్మాణ వ్యయాన్ని మాత్రమే రికవరీ చేస్తున్నాయి. అలా ఓటీటీలోకి తీసుకెళ్లాలన్నా ముందుగా పబ్లిసిటీ చేయాలి. ఆ ఖర్చు అదనంగా నిర్మాత చూసుకోవాలి. ఆ ఖర్చులు తిరిగి రావడం లేదు. నేరుగా ఓటీటీలో సినిమాలు రిలీజ్ చేసినట్లు అయితే స్టార్లు లేనందున వాటిపై ఆసక్తి ఉండటం లేదు. ప్రచారం కూడా రావడం లేదు. రిస్క్ చేసి థియేటర్లలో రిలీజ్ చేద్దాం అనుకున్నా సరైన రిలీజ్ కూడా కష్టమవుతుంది. అందువల్ల అలాంటి సినిమాలకు ఏమాత్రం గుర్తింపు ఉండటం లేదు. చివరికి సినిమా పై ఫ్లాప్ అనే ముద్ర పడుతుంది. పైగా ఆ సినిమాలు ఎనిమిది వారాల తర్వాత ఓటీటీ లో విడుదలవుతాయి. థియేటర్లో హిట్ అయిన సినిమానే ఓటీటీలోనే చూస్తున్నారు. నేరుగా ఓటీటీ రిలీజ్ అయిన సినిమాలు కంటెంట్ బాగున్నా స్టార్లు లేక రీచ్ అవ్వడం లేదు. జవాన్ లాంటి పెద్ద సినిమా జనాలు థియేటర్‌లో చూసేందుకు ఇష్టపడ్డారు. ఓటీటీలో కూడా సాలిడ్ రెస్పాన్స్ వస్తుంది. కానీ చిన్న -మధ్యతరహా బడ్జెట్ చిత్రాలకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై పుష్ దొకడం లేదు.

## కలర్ ఫుల్ రకుల్ న్యూ ఇయర్ స్పెషల్



టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఎన్నో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. చాలా తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారి స్టార్ హీరోలకు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రకుల్. ఈ అమ్మడు తెలుగు లో చేసిన సినిమాలు ఎన్నో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సాధించాయి. ప్రస్తుతం ఈ అమ్మడు పెద్దగా సినిమాలు చేయకున్నా కూడా సోషల్ మీడియాలో సందడి చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేసింది. ఈసారి న్యూ ఇయర్ వేడుకను తన సన్నిహితులు మరియు మిత్రులతో జరుపుకున్న రకుల్ ఆ ఫోటోను షేర్ చేసింది. రకుల్ షేర్ చేసిన ఫోటోల్లో ఆమె ప్రియుడు జాకీ భగ్నాని తో పాటు ఇంకా చాలా మంది టాలీవుడ్ మరియు బాలీవుడ్ సెలబ్రెటీలు ఉన్నారు. రకుల్ కు అత్యంత ఆప్త మిత్రురాలిగా పేరు దక్కించుకున్న మంచు లక్ష్మి మరియు సీరత్ కపూర్ ఇంకా ప్రగ్యా జైస్వాల్ లు కూడా ఈ పార్టీలో పాల్గొన్నారు. రకుల్ న్యూ ఇయర్ పార్టీ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మీరు ఒక లుక్కేయండి.

## నిర్మాతగా హీరోయిన్ చాలా కాన్ఫిడెన్స్ తోనే!

ఇటీవలే తాప్సీ పన్ను నిర్మాతగా తన అనుభవాన్ని రివీల్ చేసిన సంగతి తెలిసిందే. చిన్న సినిమాలు ఓటీటీలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కుంటున్నాయి? అవి థియేటర్ వరకూ వెళ్లాలంటే ఎలాంటి సవాళ్లు ఎదుర్కువాల్సి ఉంటుంది? వాటిలో లాభనష్టాల గురించి తను స్వీయా అనుభవాలు చెప్పుకొచ్చింది. స్టార్స్ ఉన్న సినిమాలకు మార్కెట్ లో డిమాండ్ ఎలా ఉంటుంది? స్టార్స్ లేకున్నా కంటెంట్ ఉన్నా? ఎలాంటి సవాళ్లు ఎదుర్కోవాలి అన్నది పూస గుచ్చినట్లు మరీ వివరించింది. 'ధక్ ధక్' అనే చిత్రాన్ని తాప్సీ స్వయంగా నిర్మించి రిలీజ్ చేయండంతోనే ఈ అనుభవం సాధ్యమైంది.



తాజాగా 'దో పత్తి' సినిమాతో కృతి సనన్ కూడా నిర్మాణ రంగంలోకి అడుగు పెడుతున్న సంగతి తెలిసిందే. బ్లూ బటర్ ఫ్లై అనే సంస్థని నిర్మించి దోపత్తిని నిర్మించింది. ఈ నేపథ్యంలో రిలీజ్ కి ముందు తన ధీమాని వ్యక్తం చేసింది.' థియేటర్లు..ఓటీటీలకు కావాల్సింది మంచి కంటెంట్ మాత్రమే. నటీనటులుగా ఏ సినిమా చేసినా ఆ పాత్రలో ఒదిగిపోతాం. కానీ దోపత్తీ ప్రయాణంలో ముఖ్య పాత్ర పోషిస్తూ స్టోరీ దగ్గర నుంచి ప్రతీ విషయం లోనూ భాగమయ్యాను. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. సినిమా థియేటర్లో రిలీజ్ అయినా.. ఓటీటీ లో రిలీజ్ అయినా బాగుంటే ఎక్కడైనా ఆదరణ దక్కుతుంది. రెండింటికీ కావాల్సింది కేవలం కంటంట్ మాత్రమే. లార్జర్ దేన్ లైఫ్ కథల్నే ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారు' అని అంది. దో పత్తీ కాజోల్ ప్రధాన పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇది నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇక కృతి సనన్ హీరోయిన్ గా టాలీవుడ్ కి సుపరిచితమే. అమ్మడు కెరీర్ వన్ సినిమాతో ఇక్కడే ప్రారంభమైంది. అటుపై రెండు..మూడు సినిమాలు చేసి బాలీవుడ్ కి వెళ్లిపోయింది. అక్కడ మాత్రం స్టార్ హీరోయిన్ గా వెలుగిపోతుంది. జాతీయ ఉత్తమ నటిగాను గతేడాది ఎంపికైన సంగతి తెలిసిందే.



## బ్రేక్స్ ఇండియా 'రెవియా' బ్రాండ్లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల

హైదరాబాద్,
జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరుపొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' క్రింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. మూడు బిలియన్ల డాలర్ల టీవీఎస్‌ఎఫ్ సమూహంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. భద్రత, నాణ్యత కోసం ప్రపంచ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో ఇప్పుడు లూబ్రికెంట్స్ స్పేస్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని విస్తారమైన పంపిణీ నెట్‌వర్క్‌ను పెట్టుబడిగా పెడుతోందన్నారు. బ్రేక్స్ ఇండియా ఈ ఏడాది ఏప్రిల్‌లో రెవియా బ్రాండ్ పేరుతో ఇంజిన్ ఆయిల్ ఉత్పత్తి సమూహంతో లూబ్రికెంట్ల రంగంలోకి ప్రవేశించిందని తెలిపారు. బ్రేక్స్ ఇండియాలో నాణ్యత, భద్రతపై దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది మా సరికొత్త బ్రాండ్ రెవియాకు కూడా మా బ్రాండ్ వాగ్దానం చేస్తుందన్నారు. ఇది మా కస్టమర్‌లకు ఎంతగానో స్ఫూర్తినిస్తుందన్నారు. మా బ్రాండ్‌ను పెంచుకోవడంలో భాగంగా ఇప్పుడు గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్‌ను పరిచయం




చేస్తున్నామని తెలిపారు. ప్యాసింజర్ కార్లు, వాణిజ్య వాహనాల కస్టమర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. మొదటి దశలో రెండు గ్రేడ్‌లు 80డబ్ల్యు90, 85డబ్ల్యు140 ప్రవేశపెడతున్నామని పేర్కొన్నారు. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోవడానికి, గరిష్ట రక్షణను అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. 85డబ్ల్యు140 సరికొత్త ఏపీఐ జీఎల్ 5 స్పెసిఫికేషన్‌లకు అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు.

## ప్రధాని మోదీ నాయకత్వంలో
# భారత ఆర్థిక పురోగమనం

### - అంతర్జాతీయ సంబంధాలలో మెరుగుదలను ప్రశంసించిన చైనా పత్రిక "గ్లోబల్ టైమ్స్"

హైదరాబాద్,
జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థిక వృద్ధి, సామాజిక పాలన, విదేశాంగ విధానం పరంగా గణనీయమైన ప్రగతి సాధిస్తున్నదని ప్రశంసిస్తూ, బీజింగ్ నుంచి వెలువడే ప్రముఖ చైనా పత్రిక "గ్లోబల్ టైమ్స్" అరుదైన రీతిలో ఒక వ్యాసం ప్రచురించింది. షాంఘైలోని ఫుడాన్ విశ్వవిద్యాలయంలో 'దక్షిణాసియా వ్యవహారాల అధ్యయన కేంద్రం' డైరెక్టర్ జాంగ్ జియాడాంగ్ ఈ కథనం రాశారు. భారతదేశం గత నాలుగేళ్లలో అద్భుత విజయాలు సాధించిందని ఈ వ్యాసంలో ఆయన ప్రశంసించారు. ఈ మేరకు భారత్ సాధించిన బలమైన ఆర్థిక వృద్ధిని, పట్టణ పాలనలో మెరుగుదలను, అంతర్జాతీయ సంబంధాలలో... ముఖ్యంగా చైనాతో భారత్ వైఖరిలో మార్పును ఈ కథనం స్పష్టం చేస్తోంది. ఉదాహరణకు... చైనా-భారత్ మధ్య వాణిజ్య అసమతౌల్యం గురించి ప్రస్తావిస్తూ- "దీన్ని తగ్గించడంలో భాగంగా భారత ప్రతినిధులు లోగడ చైనా చేపట్టే చర్యలపై ప్రధానంగా దృష్టి సారించేవారు. అయితే, నేడు వారు భారత ఎగుమతి సామర్థ్యం పెంపుపై అధికంగా దృష్టి పెడుతున్నారు" అని వ్యాసకర్త పేర్కొనడం గమనార్హం. అలాగే స్వీయ వ్యూహాత్మక విశ్వాసాన్ని ప్రస్ఫుటం చేసే "భారత్ విజయాలను" ప్రోత్సహించడంలో దేశం



అనుసరిస్తున్న ముందుచూపుగల విధానాలను ఈ వ్యాసం ప్రత్యేకంగా ప్రశంసించింది. అంతేకాకుండా తన సత్వర ఆర్థిక-సామాజిక ప్రగతితో "భారత విజయాల"ను మరింత వ్యూహాత్మకంగా, నమ్మకంగా మార్చడంలో ఎంతో క్రియాశీలత ప్రదర్శిస్తున్నదని పేర్కొన్నారు. ఇక "రాజకీయ, సాంస్కృతిక రంగాల విషయానికొస్తే... పశ్చిమ దేశాలతో తన ప్రజాస్వామ్య ఏకాభిప్రాయాన్ని నొక్కి చెప్పడం నుంచి ప్రజాస్వామ్య రాజకీయాల్లో 'భారతీయ విశిష్టతను' నొక్కి చెప్పగల స్థాయికి ఎదిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం, ప్రజాస్వామ్య రాజకీయాల్లో భారత మూలాలకు మరింత ప్రాధాన్యం ఉంది" అని ఆయన వివరించారు. ఇదంతా గమనిస్తే.. చారిత్రక వలసపాలన ముద్రను వదిలించుకుని రాజకీయంగా, సాంస్కృతికంగా ప్రపంచాన్ని ప్రభావితం చేయగల స్థాయికి ఎదగడంపై భారతదేశానికిగల బలమైన ఆకాంక్ష ప్రస్ఫుటంగా కనిపిస్తోందని వ్యాసకర్త పేర్కొన్నారు.


అంతేకాకుండా ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత విదేశాంగ విధాన వ్యూహాన్ని వ్యాసం కొనియాడింది. ఈ మేరకు దేశం అనుసరిస్తున్న బహుళ సమన్వయ విధానం సహా...రష్యా-ఉక్రెయిన్ వివాదంలో ఒకవైపు నిశిత వైఖరి ప్రదర్శిస్తూ, మరోవైపు అగ్రదేశాలైన అమెరికా, జపాన్, రష్యాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడాన్ని వ్యాస రచయిత ప్రస్తుతించారు. అలాగే భారత విదేశాంగ విధానంలో వ్యూహాత్మక దృక్పథంలో మరొక మార్పును కూడా రచయిత ప్రస్తావించారు. ఈ వ్యూహం ఇప్పుడు అగ్రశక్తిగా ఎదిగే వైపు స్పష్టమైన అడుగులు వేస్తున్నదని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికా, జపాన్, రష్యా సహా ఇతర దేశాలు, ప్రాంతీయ సంస్థలతో భారత సంబంధాలకు తోడ్పడే బహుళ-సమన్వయ వ్యూహం దిశగా గళం వినిపించారు" అని ప్రొఫెసర్ జాంగ్ తెలిపారు. భారత్ తననుతాను సదా ప్రపంచ శక్తిగా పరిగణించుకుంటున్నదని ఈ వ్యాసం పేర్కొంది. అయితే... పదేళ్ల కన్నా తక్కువ సమయంలోనే బహుళ-సమతౌల్య నుంచి బహుళ-సమన్వయ విధానం వైపు మారిన భారతదేశం... నేటి బహుళ ధ్రువ ప్రపంచంలో ఒక ధ్రువంగా మారే వ్యూహం వైపు వేగంగా పయనిస్తోంది.

చివరగా- "పరివర్తనాత్మక, బలమైన, సుదృఢ భారతం నేడు ప్రపంచ దేశాలు పరిగణనలోకి తీసుకోవలసిన నవ్య భౌగోళిక-రాజకీయ శక్తిగా మారింది" అని రచయిత స్పష్టం చేశారు. ఈ విధంగా భారత పురోగమనం, ప్రధానమంత్రి మోదీ వ్యూహాత్మక దృక్పథంపై గ్లోబల్ టైమ్స్ అరుదైన రీతిలో ప్రశంసలు గుప్పించింది. ప్రపంచంపై ఇనుమడిస్తున్న భారత ప్రభావాన్ని, అంతర్జాతీయ యవనికపై పాత్ర పోషణలో అది వేస్తున్న బలమైన ముద్రను ఈ వ్యాసం స్పష్టంగా సూచిస్తోంది.

## కుత్బుల్లాపూర్ లో పార్టీని బలోపేతం చేయండి: హరి వర్ధన్ రెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలపేతం చేయాలని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజాపాలన గురించి, ఇతర విషయాల గురించి హరివర్ధన్ రెడ్డితో చర్చించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా అధిష్టానం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలపై పనిచేస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సిద్దనోల సంజీవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ఇబ్రహీం, ఆయా డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ 24 వార్డులో కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై



కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అమర్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, నరసింహ, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, కొటేశ్, ప్రశాంత్, నందు, కుమార్, శ్రీను, గోపాల్, రమేష్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ ల పథకాల కోసం ప్రజలంతా దరఖాస్తులు చేసుకోవాలి

### కనుముక్కల గ్రామంలో ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి

భూదాన్ పోచంపల్లి జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

6 గ్యారంటీల పథకాల కోసం ప్రజలంతా దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి కోరారు. భూదాన్ పోచంపల్లి మండల, పట్టణ 6 గ్యారంటీలా పథకంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా మండలంలోని కనుముక్కల, జలాల్ పురం, భీమనపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని




ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తు ఫారాలను ప్రజల వద్ద నుండి స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పురపాలక కేంద్రంలో 13 రెండో వార్డులో ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పాక వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ బత్క లింగస్వామి, ఎమ్మార్వో వీరాబాయి, ఎంపీడీవో బాలశంకర్, జిల్లా చేనేత జోలి ఏడి విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సర్పంచులు రజిత మల్లారెడ్డి, కంటేరాములు యాదవ్, ఎంపిఓ మజీద్, ఎమ్మార్ఐ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ లు బైరు బాలరాజు, ఎడమ శివరామరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మరి రాజిరెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, కంటే లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్సీ పోరు' షురూ!

### నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ స్థానానికి టికెట్ కోరుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. ప్రకాష్ రెడ్డి

హైదరాబాద్,
జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

త్వరలో జరగనున్న నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రులు ఎమ్మెల్సీ టికెట్ కోసం బీజేపీలో అప్పుడే పోటీ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించడంతో నల్లగొండ వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. వచ్చే ఏప్రిల్, మే నెలలో లోకసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. మోదీ ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత పెరుగుతోందన్న అంచనాల మధ్య ఈ ఎమ్మెల్సీ స్థానం నుంచి జరగనున్న ఎన్నికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఎమ్మెల్సీ టికెట్ను తనకే కేటాయించాలంటూ సీనియర్ నేత, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎస్. ప్రకాష్ రెడ్డి పార్టీ నాయకత్వాన్ని గట్టిగా కోరుతున్నారు. దీనికోసం కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిని కలవడమే కాకుండా రాష్ట్ర



పార్టీలోని ఇతర ముఖ్యనేతలతోనూ చర్చించారు. ఇదిలా ఉంటే 2021 మార్చిలో నల్లగొండ-వరంగల్-ఖమ్మం స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్రెడ్డి పోటీచేసి 40 వేల పైచిలుకు ఓట్లు సాధించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తనకు భువనగిరి ఎంపీ టికెట్ ను లేదా పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును కేటాయించాలని కాశం వెంకటేశ్వర్లు యాదవ్ కూడా పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నట్టు తెలిసింది. కాగా, ఈ స్థానం. కోసం మరి కొందరు కూడా ప్రయత్నాలు ప్రారంభించినట్టు సమాచారం.

## ఎమ్మెల్యే కేపీ వివేకానందకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ... విద్యావంతుడు, యువ నాయకుడు ఎమ్మెల్యే రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీర్వాదం, మీలాంటి గొప్ప వ్యక్తుల మద్దతు ఉంటే నియోజవర్గ అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందన్నారు.

అనంతరం హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సభ్యులు కశ్మీర్ - కన్యాకుమారి వరకు దాదాపు 3800 కిలోమీటర్ల రైడ్ ను పూర్తి చేసుకున్న సంధర్బంగా కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కౌన్సిలర్ సాయి యాదవ్, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఫౌండర్ రవీందర్ నందనూరి, కశ్మీర్ - కన్యాకుమారి టీమ్ మెంబెర్స్ వై.రవీందర్ రెడ్డి, సురేష్ బాబు, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ కోర్ మెంబర్ భీమ్ సింగ్, సభ్యులు భాస్కర్, బాల్ రాజ్ యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై జనవరి 15తర్వాత
## ఉన్నతస్థాయి సమావేశం

### -ఐజేయూ, టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ.

హైదరాబాద్,
జనవరి 4 (ప్రజాకలం ప్రతినిధి):

జర్నలిస్టుల ఇంటి స్థలాలు, సంక్షేమ చర్యలకు సంబంధించి జనవరి 15తర్వాత ఒకరోజు సంబంధిత ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఐజేయూ, టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ఐజేయూ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీల నేతృత్వంలో ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు కె.రాంనారాయణలతో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయ్యి జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై చర్చించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వాలు ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, మెమోలను సేకరించాలని, అలాగే వాటి ద్వారా ఇచ్చిన స్థలాల వివరాలు, స్వాదీనం చేయకుండా ఉన్న స్థలాల వివరాలు, ఇకముందు ఇవ్వడానికి అనువైన స్థలాలను నిర్ధిష్టంగా పేర్కొంటూ నివేదికలు పంపించాలని రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రతినిధి బృందానికి మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల విషయమై జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కూడా గడిచిన రెండు దశాబ్దాలుగా ఇంటి స్థలాలు ఇవ్వనందున జర్నలిస్టులు అధిక సంఖ్యలో ఉన్నారనే విషయాన్ని ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకెళ్ళింది. వీటితో పాటు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విషయాన్ని ఐజేయూ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి ప్రస్థావించగా, ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రితో చర్చించి తప్పని సరిగా పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నివేశన స్థలాలు, ఇతర సంక్షేమ చర్యలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై ఒక విధానపరమైన ప్రకటన చేస్తామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై టీయూడబ్ల్యూజే ఇచ్చిన 3పేజీల వివరణాత్మక వినతి పత్రాన్ని కులంకశంగా చదివి చర్చించిన మంత్రికి ప్రతినిధి బృందం కృత్ఞతలు తెలిపింది.

## వైభవోపేతంగా దీపోత్సవం

మల్కాజిగిరి,జనవరి04,(ప్రజా కలం ప్రతినిధి)

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం వేకువ జామున స్వామివారికి పాతః కాల ఆరాధన ఇత్యాది పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గోదేవి అమ్మవారు రచించిన పాశురాలను విన్నవించారు. 19వ పాశురం అను పాశురం విశేషం సందర్భంగా 2వేల 300దీపాలతో ఘనంగా దీపోత్సవం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాణా అధికారి ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు.ఆనంద్ బాగ్ నివాసి ఉపాధ్యాయులు ఆర్టిస్టు శైలజ విష్ణుమూర్తి,గోదేవి రంగవల్లి చిత్రాలను అద్భుతంగా గీసిన చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా భక్తులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు, ఆలయ క్లార్కు సంద్ర సుధాకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com